

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 21 | జనవరి | 2026 | పేజీలు : 21


# మహా ఘట్టానికి అంకురార్పణ

నేడు మండమేలిగె పండుగ

తరలిరానున్న అశేష భక్తజనం



ములుగు ప్రతినిధి/తాడ్వాయి జనవరి 20: ఆదివాసీల ఆరాధ్య దైవాలు సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల నేడు మండ మేలిగే పండుగ ఘనంగా జరగనున్నది. మేడారం, కన్నెపల్లి,పూను గొండ్లకా మారం, కొండాయి ఆయా గ్రామాలలో దేవతల గుడిలో మండమేలిగె పండుగను డోలు వాయిద్యాలతో మామిడి తోరణాలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఆయా గ్రామాలలో గల గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామాల చివరన స్తంభాలు నాటి మామిడి తోరణాలు కట్టనున్నారు.జాతరలో ఎలాంటి అటంకాలు జరగకుండా ఉండేందుకు గ్రామ దేవతలకు పూజలు చేయనున్నారు. దేవాలయాలలో పూజారులు దేవతల పూజా సామాగ్రి శుభ్రపరిచి, గుడిని శుద్ధిచేసి అలంకరణ చేస్తారు.దీంతో జాతర రెండవ ఘట్టానికి మిగతా 2లో..



# కసరత్తు..!

గెలుపు గుర్రాల కోసం వేట

టికెట్ల కోసం అన్ని పార్టీల్లోనూ తీవ్ర పోటీ

పార్టీ నేతల చుట్టూ చక్కర్లు

చైర్ పర్సన్ పీఠం పై కన్నేసిన పార్టీలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 20, మేజర్ న్యూస్, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ లో కీలక మైన రిజర్వే షన్ల ఘట్టం ముగియడంతో అటు పార్టీలు గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తుండగా ఇటు ఆశావహులు టికెట్ల కోసం మిగతా 2లో..

## వేప చెట్టు ను ఢీ కొన్న ద్విచక్ర వాహనం

ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి

ఒకరి పరిస్థితి విషమం

రుద్రారం లో చోటు చేసుకున్న విషాదం



6 లో



## మేడారంలో క్యాబినెట్ మీటింగ్ తో ములుగు జిల్లాకు ప్రయోజనం శూన్యం

గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన సురేందర్

2 లో

# మేడారంలో కొత్త అందాలు

భక్తులను ఆకట్టు కుంటున్న గిరిజన సాంప్రదాయ చిత్రాలు

సెల్ఫీ లతో తమ ఫోన్ లలో బందీ చేస్తున్న భక్తులు

అమ్మల దర్శనం కోసం వచ్చే భక్తులకు కొత్త అనుభూతి

28 నుంచి ప్రారంభం కానున్న జాతర

2 లో



# కసరత్తు...!



మొదటి పేజీ తరువాయి..

తీవ్రమైన ప్రయత్నాలు మొదలు పట్టారు. నేతల చట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చైర్ పర్సన్ పీఠాల పై కన్నేసిన ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాల పై దృష్టి సారించారు. మెజార్టీ చైర్ పర్సన్ పీఠాలు దక్కించుకోవాలని కాంగ్రెస్, బీఆర్ ఎస్. బిజేపిలు పోటీలు పడుతున్నాయి. రిజర్వేషన్లు అనుకూలించిన నేతలు ఇప్పటికే రంగంలోకి దిగారు. టికెట్ల కోసం నేతల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. బడా నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు నిమగ్నమ య్యారు. పార్టీ గుర్తులతో నిర్వహించే ఎన్నికలు కావడంతో ప్రధాన పార్టీలు సవాల్ గా తీసుకుంటున్నాయి.

## చైర్ పర్సన్ పీఠం పై కన్నేసిన పార్టీలు..

రిజర్వేషన్లల ప్రకారం చైర్మన్ అభ్యర్థుల కోసం వేట ప్రారంభమైంది. అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామన్న ధీమా తో ఉన్న కాంగ్రెస్ , బీఆర్ఎస్, బిజేపి చైర్మన్ గిరికి అవసరమైన అభ్యర్థి కోసం ఇప్పటికే వేట ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో మెజార్టీ చైర్ పర్సన్ స్థానాలు కైవసం చేసుకోవడానికి ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. మెజార్టీ చైర్మన్ స్థానాలు కైవసం చేసుకోవాలంటే గెలుపొందే అవకాశమున్న అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో ఆయా పార్టీల నాయకత్వాలు నిమగ్నమయ్యాయి. పార్టీ కోసం కష్టపడే నాయకులున్నా స్థానికంగా వారికి వార్డుల్లో ఉన్న పలుకుబడి, మంచి పేరుతో విజయావకాశాలు ముడిపడి ఉండటంతో అన్ని రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల కోసం కసరత్తు ప్రారంభించాయి. టికెట్ కోసం వస్తున్న ఆశావహుల విజయావకాశాలపై ఆయా పార్టీల నాయకులు ఆరా తీస్తున్నారు. అధికార కాంగ్రెస్ లో ఆశావహుల సంఖ్య భారీగా ఉండటంతో ఎమ్మెల్యేలు, నేతలు ఆచి చూచి వ్యవహరిస్తూ క్షేత్ర స్థాయిలో విజయావకాశాలు ఎవరికీ ఉన్నాయనే సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఇదిలా ఉంటే మరో వైపు ఆశావహులు సైతం సొంత పార్టీ టికెట్ ఇవ్వకుంటే మరో పార్టీ బీ ఫామ్ తో లేకుంటే స్వతంత్రంగా పోటీ చేసేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా అభ్యర్థుల పేరుతో ఆయా పార్టీ నేతలు సర్వే సైతం చేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద తప్పేలా లేదని రాజకీయ నేతలు భావిస్తున్నారు. ఏదిఏమైనా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చవి చూసిన ఫలితాలు పునరావృతం కాకుండా ఉండేందుకు అత్యంత పకడ్బందీగా పావులు కదుపుతున్నారు.

## మేడారంలో క్యాబినెట్ మీటింగ్ తో ములుగు జిల్లాకు ప్రయోజనం శూన్యం

### గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన సురేందర్

తాడ్వాయి జనవరి 20మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ మీటింగ్ తొ ములుగు జిల్లాకు ప్రయోజనం శూన్యం అని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన సురేందర్ ఆరోపించారు.ప్రభుత్వ ధనం వృధా చేస్తున్నారు అని రైతులకు రెండో పంట నష్టపరిహారం గురించి క్యాబినెట్ లో ఎందుకు నిర్ణయం తీసుకోలేదని జవాబు చెప్పాలి అని డిమాండ్ చేశారు.మేడారం ప్రాంతం ప్రత్యేక మండలం, హాస్పిటల్, కాలేజీ, బ్యాంకు ఏర్పాటు మేడారం ఊరట్టం గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, పోడు భూములకు పట్టాలు,గిరి వికాస్ ద్వారా రైతులకు బోర్లు,ట్రైకర్ రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మేడారం ప్రాంతం వారిని చిన్నచూపు చూస్తున్నారు అని లోకల్ వారికి కాంట్రాక్టు పనులు, పదవులు ఇవ్వడం ములుగు జిల్లా కు సమ్మక్క సారలమ్మ పేరు పెట్టాలి ఇంకా 300 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహా ఘట్టానికి అంకురార్పణ

మొదటి పేజీ తరువాయి..

పూజారులు శ్రీకారం చుట్టానున్నారు.ఈ వేడుకలు మేడారం జాతరలో అంగరంగ వైభవంగా జరగ నున్నాయి.ఈ తంతును వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు.పూర్వము మండమేలిగె పండుగను అడవి నుంచి తెచ్చిన వాసాలు, దూలాలు, మొగురాలు,గడ్డితో గుడిని నిర్మించి అమ్మవార్లను ప్రతిష్ట చేసి పూజా సామాగ్రిని శుభ్రపరిచి మహా జాతర ఘట్టానికి సిద్ధం అయ్యేవారు. మొదటి బుధవారం గుడి మిలిగే







పండుగ రెండవ బుధ వారం మండ మెలిగే పండగ మూడవ బుధవారం ఆయా దేవతల గద్దె లకు చేరుకునే ఆచారం ఉండేది ప్రస్తుతం గుడిసెల స్థానములో భవనములు నిర్మించి అందులో ఈ తంతును నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించి మహా జాతర ప్రారంభానికి శుభసూచికలు తెలియపరచనున్నారు.ఈనెల 19న సీఎం రేవంత్ రెడ్డి మేడారం వచ్చి ఫైలాన్ ఆవిష్కరణ చేసి గద్దెలను ప్రారంభించారు. మహా జాతరను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం, మంత్రి సీతక్క అహర్నిశల కృషి చేస్తుంది. మండ మెలిగే పండగతో మేడారానికి భక్తుల రాక మొదలవుతుంది.

# మేడారంలో కొత్త అందాలు

మంగపేట/మేడారం, జనవరి 20, సూర్య (మేజర్ న్యూస్):ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తుగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. మేడారం జాతర నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులను చేసిన సందర్భంగా భక్తులను ఆకట్టు కునే విధంగా పలు నిర్మాణాలు చూడ ముచ్చటగా ఉన్నాయి. గిరిజన సాంప్రదాయాలు, వృత్తి, వేశాధారణ ఉట్టి పడే విదంగా చిత్రాలను ఏర్పాటు చేశారు. మేడారంలోని ప్రధాన కూడళ్ళల్లో భక్తులను ఆకర్శించే విధంగా కలర్ లైటింగ్ చూడముచ్చటగా ఉంది.

### శోభాయమానంగా నూతన నిర్మాణాలు

మేడారం అభివృద్ధిలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న కట్టడాలు శోభయమానంగా ఉన్నాయి. అమ్మ వార్ల గద్దెల చుట్టు ఏర్పాటు చేసిన నిర్మాణం భక్తులను ఆకట్టు కుంటుంది. ఈ నెల 19న నూతన ఏర్పాటు చేసిన అమ్మ వార్ల గద్దెల నిర్మాణంని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన నేపథ్యంలో అమ్మల దర్శనంకి భక్తుల సంఖ్య అధిక సంఖ్యలో పెరిగింది.

### సెల్ఫీలకి అడ్డాగా ప్రధాన కూడళ్లు

మేడారంలోని ప్రధాన కూడళ్ళల్లో గిరిజన సంకృతి సంప్రదాయం, వృత్తి మరియు క్రూర ముగాలకి సంబంధించిన చిత్రాలు ఏర్పాటు చేయడంతో అమ్మ వార్ల దర్శనం కోసం వచ్చే భక్తులు తమ కుటుంబ సభ్యులతో సెల్ఫీ



లు దిగుతూ అనందంగా గడుపుతున్నారు. ఏదేమైన ఈ ఏడాది అమ్మల దర్శనం కోసం వచ్చే భక్తులు కొత్త అనుభూతిని పొందుతున్నారు.

### 28 నుంచి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర

2026లో మేడారం జాతరఈ నెల 28 నుంచి 31 వరకు జరగనుంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన ఈ ఉత్సవానికి ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం వేదిక కానుంది. తెలంగాణ కుంభమేళాగా పిలువబడే ఈ జాతరలో, జనవరి 28న సాయంత్రం సారలమ్మను గద్దెపైకి తీసుకురావడంతో ప్రారంభమై, అమ్మవారి దర్శనానికి లక్షలాది భక్తులు తరలివస్తారు.ఇప్పటికైనా అమ్మల దర్శనం కోసం వివిధ రాష్టాల నుంచి సైతం భక్తులు తరలి వస్తున్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయ లకు సన్మానం



కాటారం ,జనవరి 20, మేజర్ సూర్య న్యూస్మం: కాటారం మండలంలో పని చేస్తున్న 12 మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంపికైన ఉపాధ్యాయులకు ఎంఈఓ శ్రీదేవి అవార్డు ప్రధానం చేశారు. పాఠశాలల లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషిచేసిన, ఉపాధ్యాయుల నందరిని కోఆర్డినేషన్ చేస్తూ, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలు పరిష్కరిస్తూ మంచి విద్యాబోధన చేస్తున్న 12 మంది ఉపాధ్యాయులకు అవార్డులతోపాటు సన్మానం చేశారు. అశోక్ కుమార్( ప్రాథమిక పాఠశాల నస్తూరుపల్లి) వేణుగోపాల్ ( ప్రాథమిక పాఠశాల మద్దులపల్లి) దేవ్ ( చింతకాని హైస్కూల్ ) మోహన్ ( ప్రాథమిక పాఠశాల వీరాపూర్ ) అనిల్ కుమార్ ( ప్రాథమిక పాఠశాల జాదరావుపేట) బోజ్యా నాయక్ ( ప్రాథమిక పాఠశాల దేవరాంపల్లి) రఘునందన్ ( ప్రాథమిక పాఠశాల బూడిద పల్లి ) సంపత్ ( జెడ్ పి ఎస్ ఎస్ దేవరాంపల్లి ) భగవాన్ రెడ్డి ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట) సత్యనారాయణ ( ప్రాథమిక పాఠశాల దంతాలపల్లి) వీరప్రసాద్ ( జెడ్ పి ఎస్ ఎస్ కాటారం) రాజేశ్వరి ( కస్తూరిబా గాంధీ విద్యాలయం కాటారం) అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోమలిం గం కాటారం జడ్పీహెచ్ఎస్ సునీల్, ధన్వాడ జెడ్పిహెచ్ఎస్ శైలజ, చింతకాని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, సుదర్శన్, సురేష్ పాల్గొన్నారు

# దామెర కుంట యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

### గ్రామ అధ్యక్షులుగా జిల్లెల శంకర్

కాటారం, జనవరి 20, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీను



బాబు, యువజన కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ ఆదేశాల మేరకు మండలంలోని దామరకుంట గ్రామంలో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీని మంగళవారం నియామకం చేసినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటూరి మహేష్ గౌడ్ తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా జిల్లెల శంకర్,ప్రధాన కార్యదర్శిగా కనుకుంట్ల సంతోష్,ఉపాధ్యక్షులుగా కోడిపెల్లి సాగర్, జంజర్ల రంజిత్,కార్యదర్శిగా పల్లెకొండ తిరుపతి,కోశాధికారి కోడిపెళ్లి విష్ణువర్ధన్,అధికార ప్రతినిధిగా అడ్డూరి శ్యామ్, ప్రచార కమిటీ కన్వీనర్ పొన్నగంటి రవితేజ ని యమిస్తున్నట్టు మహేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో దామెర కుంట సర్పంచ్ కోడిపెల్లి పద్మ రమేష్, ఉప సర్పంచ్ ముద్దం బాపు యాదవ్, ఏఎంసి డైరెక్టర్ రామగుండం శ్రీనివాస్ శర్మ,వార్డు సభ్యులు కోడి ప్రవీణ్, ఇండ్ల సందీప్, దాసరి మహేందర్, కోడి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మొగిలి లచ్చయ్య, ఆకుల చంద్రశేఖర్,ఎనగంటి తిరుపతి రెడ్డి ,బొమ్మ రాజు, , ఆకుల పూర్ణచందర్, , బండం బాల్ రెడ్డి,సంతోషం దేవేందర్ రెడ్డి, కోడి రవి, బండం రాకేష్ రెడ్డి,కోడిపెల్లి సుధాకర్,అనపర్తి బానయ్య జిల్లెల సాగర్, బండం చందు, జిల్లాల లింగయ్య, కాటారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు..

# రాజకీయ కక్షతోనే హరీష్ రావుకు సిట్ నోటీసులు

### సానికొమ్ము రమేష్ రెడ్డి

### ప్రజల దృష్టి మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

ములుగు, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య : రాజకీయ కక్షతోనే హరీష్ రావుపై సిట్ నోటీసులు ఇచ్చారంటూ బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ములుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాజీ మంత్రి హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి వాస్తవాలు లేవని సుప్రీంకోర్టే స్పష్టంగా పేర్కొని కేసును కొట్టివేసినప్పటికీ, మళ్లీ సిట్ విచారణ నోటీసులు జారీ చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ రాజకీయ కక్షపూరిత దురుద్దేశానికి నిదర్శనమని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డి బొగ్గు గనుల కుంభకోణాన్ని హరీష్ రావు బయటపెట్టినందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న హరీష్ రావును రాజకీయంగా ఎదుర్కోలేక



తప్పుడు కేసులు, నోటీసులతో వేధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని విమర్శించారు. న్యాయవ్యవస్థలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, భూక్య అమర్ సింగ్, కవ్వంపల్లి బాబు, దూడబోయిన శ్రీనివాస్, వాంకుడోతు రాందాస్, అబ్బాపూర్ ఉపసర్పంచ్ అన్న తిరుపతి, కుమార్ పాడియా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన చల్లా



గీసుగొండ జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొమ్మాల గ్రామ బిఆర్ఎస్ నాయకులు,వార్డు సభ్యులు బసికె కుమారస్వామి తల్లి సరోజన సోమవారం సాయంత్రం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సరోజన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదా ర్చారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే భరోసా కల్పించారు.పరామర్శించిన వారిలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్,నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి,జైపాల్ రెడ్డి,గుర్రం రఘు ,ముంత రాజయ్య,మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



వెంకటాపురం నూగూరు, జనవరి 20 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతిబీసీ మరిగూడెం సర్పంచులు , సురిటి రాజేశ్వరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీరాములు రమేష్ బాబు మనోజ్, కాంగ్రెస్ నాయకులు లకుమల్ల మోహన్, గుండమల్ల కిరణ్, డర్ర రవి, లబ్ధిదారులు, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



గీసుగొండ జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మహానగర పాలక సంస్థ16వ డివిజన్ పరిధిలోని గరీబ్ నగర్ లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా గరీబ్ నగర్ ప్రాంతంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ పనులు,త్రాగునీటి సరఫరా,వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు.పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్ణీత గడువులోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గరీబ్ నగర్ బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా జాతర వారం రోజులే

### అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

తాడ్వాయి జనవరి 20మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర వారం రోజులే ఉన్నందున అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని మేడారం హరిత హోటల్ లో జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రాతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులు ఎక్కువగా ఇబ్బందులు పడే అంశాలైన తాగునీరు, మరుగుదొడ్లు,వంటివి నిర్వహణ మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇందుకోసం జంపన్న వాగులో నిరంతరం షిఫ్టుల వారీగా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా జాతర ప్రాంతంలోని కీలక ప్రాంతాల్లో ఫైర్ ఇంజిన్లను మోహరించాలని తెలిపారు.భక్తుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 50






పడకల ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మేడారం జాతరను సమర్థవంతంగా నిర్వహించినప్పుడే జాతర విజయవంతమైనదిగా భావించవచ్చని పేర్కొంటున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ నెల 18న మేడారంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని ఎలాంటి అంతరాయాలు లేకుండా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను అభినందించారు. రాష్ట్ర చరిత్రలో హైదరాబాద్ వెలుపల నిర్వహించిన కేబినెట్ సమావేశాన్ని కూడా సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు.మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించినందుకు అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇది జిల్లా యంత్రాంగం సమన్వయం, అంకిత భావానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఆర్డబ్ల్యూఎస్ ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

### జిల్లా కేంద్రంలో అరేవ్, అలైవ్ అవగాహన కార్యక్రమం

భూపాలపల్లి,సూర్య ప్రతినిధి జనవరి 20 మేజర్ న్యూస్: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినఅరేవ్, అలైవ్ అవగాహన కార్యక్రమం 2026 కార్యక్రమంలో భాగంగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మీడియా అవుట్రీచ్ డే కార్యక్రమాన్ని మంగళవారం లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్, భూపాలపల్లి లో నిర్వహించారు.ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో నిర్వహించగా, లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, బొగ్గు లారీ డ్రైవర్లతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే అవుట్రీచ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగే ప్రదేశాల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించామని రోడ్లపై అతివేగంగా వెళ్లే వాళ్లకు స్పీడ్ గన్ అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అంతిమంగా రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రమాదాలను నివారించి ప్రమాదాల బారిన పడిన వారికి సకాలంలో సహాయం చేసి ప్రాణదానం చేయా లని జిల్లా ప్రజలను కోరారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ,మన దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 2 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, అందులో దాదాపు 50 వేల మంది సకాలంలో వైద్య సహాయం అందకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశాలతో జనవరి మాసం మొత్తం దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచనలతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని, ఇది 13 జనవరి 2026 నుండి 24 జనవరి 2026 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.మంగళవారం నిర్వహించిన మీడియా అవుట్రీచ్ డే కార్యక్రమంలో ముఖ్యంగా రహవీర్ – గుడ్ సమరిటన్ పథకం గురించి వివరించారు.రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రమాద స్థలంలో ఉన్న పాదచారులు లేదా వాహనదారులు, పోలీసులు ప్రశ్నిస్తారు, కోర్టులకు పిలుస్తారు అనే భయంతో సహాయం చేయడం లేదని పేర్కొన్నారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం – సెక్షన్ 134(ఎ) ద్వారా గుడ్ సమరిటన్లకు పూర్తి రక్షణ కల్పించిందని, ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారి వివరాలను పోలీసులు అడగరాదని, కోర్టులకు హాజరు కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబాలను కార్యక్రమానికి ఆహ్వానించి వారితో మాట్లాడించి వారి బాధలను వివరించారు. వారికి జరిగిన విధంగా మరొక కుటుంబానికి నష్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు హెల్మెట్ లేకుండా, డ్రంకన్ డ్రైవ్ చేసి వాహనాలు నడపద్దని వారు సూచించారు.





### క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు

# మానసిక ఉల్లాసం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,

### కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

### జిల్లా కేంద్రంలో ఘనంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ




భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 20 మేజర్ న్యూస్: క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం యువతకు ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడల పోటీల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణంలోని జయశంకర్ విగ్రహం నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు టార్చ్ ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు పాల్గొని టార్చ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్ల బారిన పడకుండా, క్రీడలపై దృష్టి సారించి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోవాలని కోరారు. క్రీడలు క్రమశిక్షణ, సహనం, ఐక్యతను పెంపొందించి సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు.ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం కప్ క్రీడల ప్రాముఖ్యతను ప్రజలకు తెలిపారు.

## 9 వ వార్డులో

## కౌన్సిలర్ గా బరిలో ఉంటా

### కడియం యువసేన సోషల్ మీడియా ఇంచార్జ్

### బాస్కుల సమ్మయ్య



స్టేషన్ ఘనపూర్, జనవరి 20,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సి పాలిటి ఎన్నికల్లో బాగంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదా త దేవాదుల సృష్టికర్తఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశీస్సులతోతాను 9 వ వార్డులో కౌన్సిలర్ గా బరిలో ఉంటానని కడియం యువసేన సోషల్ మీడియా ఇంచార్జ్ బాస్కుల సమ్మయ్య తెలిపారు. మంగళవారం సమ్మయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యేకడియం శ్రీహరి ఆదేశాలతో కడియం యువసేన సోషల్ మీడియా ఇంఛార్జిగ బాధ్యతలు తీసుకొని చురుగ్గా పని చేస్తూ చాగల్లులోని 152 వ బూత్ కు కన్వీనర్ గాపనిచేశానన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలు తనవిగా భావించి వాటి పరిష్కారానికి పాటు పడడం జరిగిందన్నారు.వార్డు ప్రజలకు సేవచేయలనే తలంపుతో బరిలో ఉండాలనుకుంటున్నానని వార్డు ప్రజలు తనను దీవించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి



## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్ తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఖుష్ మహల్ వద్ద నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య



బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓలు సుమా, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవకులు

### పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూరుజనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవకులను పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభంలో భాగంగా పట్టణంలోని 07వ వార్డులో ప్రభుత్వ సేవల ద్వారా సమాజానికి విశేష సేవలందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ సమావేశాలు, సంక్షేమ-సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేలా టి.యు.ఎఫ్.ఐ.డి.సి (ఖ్టీఊఐ్ణఇ) నిధుల నుండి మంజూరైన రూ.45 లక్షల వ్యయంతో విశ్రాంత ఉద్యోగుల భవనం ను నిర్మించడం జరిగింది. ఈ నూతనంగా నిర్మితమైన విశ్రాంత ఉద్యోగుల భవనాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూసమాజ అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర ఎనలేనిదని, వారి అనుభవం, సేవాభావం యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులందరికీ శాశ్వత వేదికగా ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు.అలాగే, విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి విలువైన స్థలాన్ని దానంగా అందించిన దుర్సోజు జై సేన గారిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. ప్రజాప్రయోజనాల కోసం స్థలాన్ని దానం చేయడం మహత్తర సేవగా పేర్కొంటూ, దుర్సోజు జై సేన గారి సేవాభావం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఇలాంటి దాతల వల్లే సమాజంలో అభివృద్ధి వేగవం



తమవుతుందని అన్నారు.ఈ భవనం ద్వారా విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, సామాజిక చర్చలు, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన విశ్రాంత ఉద్యోగుల భవనం ప్రారంభంతో పాటు స్థలదాతను సన్మానించారు.







# జిల్లాలో 13 గ్రామాల్లో రీసర్వే చేపట్టేందుకు ప్రభుత్వ నిర్ణయం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 20 మేజర్ న్యూస్:జిల్లాలో 13 గ్రామాల్లో రీసర్వే చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.జిల్లాలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు మంగళవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ రీ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లు తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూ సర్వే చట్టం సెక్షన్ 5(1), 6(1) కింద గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసి, జిల్లాలో మొదట దశగా మొత్తం 13 గ్రామాలను రీ సర్వే చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.ఈ గ్రామాల్లో గ్రామ నక్షాలు (గ్రామ పటాలు) లేకపోవడం లేదా అస్పష్టంగా ఉండడం వల్ల రైతుల పొలాల హద్దులను ఖచ్చితంగా నిర్ణయించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనివల్ల గట్టు (సరిహద్దు) వివాదాలు తరచుగా ఉత్పన్నమవుతున్నాయని కలెక్టర్ తెలిపారు.రీ సర్వే ద్వారా రైతులకు పలు ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆయన వివరించారు. ఈ ప్రక్రియలోపొలాల గట్టు హద్దులు,రోడ్లు, చెరువులు, కాలువలు,గ్రామ కంటం భూములు తదితరాలను ఖచ్చితంగా గుర్తించి, శాస్త్రీయ పద్ధతిలో హద్దు రాళ్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.భూ లావాదేవీలు సులభతరం అవుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ , జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణకు వివిధ కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో జాతీయ ఓటర్ల దినోత్సవం సంబంధించిన వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. స్కూల్స్ లో, కాలేజీలలో ఓటు ప్రాముఖ్యత పై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయాలని,సీనియర్ సిటిజన్స్ గుర్తించి వారిని నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా సన్మానించాలని తెలిపారు. ఫ్లాష్ మాబ్ , మానవహారం తో పాటు సాంస్కృతిక కళాజత బృందాలచే ఓటర్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి ,జెడ్పిసిఓ రాంరెడ్డి ,ఆర్డీవోలు సుమ,ఉమా రాణిలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందరికీ అందాలి



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 20 ,మేజర్ న్యూస్ సూర్య: నాణ్యమైన విద్య అందరికీ అందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో విద్యాశాఖ సమీక్షా సమావేశం లో భాగంగా విజయోస్తూ 2.0 నిర్వహించారు. సమావేశంలో ఎస్ఎస్సి యాక్షన్ ప్లాన్, స్పెషల్ క్లాస్సెస్, ఎఫ్ ఎల్ ఎస్ సర్వే, దిక్సూచి ఆచరణ, మాక్ టెస్ట్, ఎంఈఓ ల, హెచ్ఎం ల పాఠశాల సందర్శనలు, అభ్యాసదీపికల పంపిణి, ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీమ్స్, ఇతర బోధన, బోధనేతర అంశాల పై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అదనపు కలెక్టర్, జిల్లా విద్య శాఖ అధికారి పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ రివ్యూ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈ సారి ఎస్ ఎస్ సి ఫలితాల్లో జిల్లా ను మొదటి స్థానంలో నిలపాలని, పీఎం పోషణ కార్యక్రమంలో మన కార్యక్రమం డేటా అప్లోడ్ చేసి ప్రథమ స్థానంలో ఉంచాలని తెలిపారు. విద్యార్థులు ఏ ఏ విషయాల్లో వెనుకబడి ఉన్నారో వాటి మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ ప్రైవేట్ లో చదువుతున్న అర్హతగల అందరికి ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందేలా చూడాలని ఆదేశించారు. వారవారం బృంద సమావేశం ఏర్పాటు చేసుకొని విద్యార్థుల, పాఠశాల, జిల్లా స్థితి మెరుగు పరచాలని సూచించారు. రానున్న 40 రోజులు కీలకమని ఒక్క ఎస్ఎస్సి విద్యార్థి కూడా పాఠశాల కి గైరుహాజరు కాకూడదు అని, ఈ 40 రోజులు పరీక్షల టైం టేబుల్ లో వచ్చిన సమయం ఎలా వినియోగించాలనే విషయంలో దిశానిర్దేశం చేశారు దిక్సూచి అనే ప్రత్యేక కార్యక్రమం మన జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమమని ఇది కేవలం పాఠశాలకు పరిమితం అయ్యే కార్యక్రమం కాదని, విద్యార్థుల మొత్తం మూర్తిమాత్వన్ని వికసించే విధంగా, సమాజంలో ప్రభావవంతమైన వ్యక్తులుగా ఎదిగేదిగా చేసేదని తెలిపారు. పిరియడ్ లను సమర్థవంతం గా నిర్వహించాలన్నారు. పాఠశాలలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లను ఆహ్వానించాలని, విద్యార్థులు పాఠశాల అభివృద్ధి లో వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం పెద్ద మొత్తం లో నిధులను కేటాయిస్తుందని అందుకు తగ్గట్టు గా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం

**ప్రేరణ ను కొనసాగించండి**

**పదవ తరగతి పరీక్షలకు పక్కాగా యాక్షన్ ప్లాన్**

**దిక్సూచి పిరియడ్ లను సమర్థవంతం గా నిర్వహించాలి**

**మెనూ ప్రకారం భోజనం పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



అందించాలని, పరిశుభ్రమైన వాతావరణం లో వంట చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగితే సహించేది లేదని హెచ్చరించారు. అదనపు కలెక్టర్, విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎఫ్ ఆర్ ఎస్ స్థాయి పెంచాలన్నారు సి,డి స్థాయి లో ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పిల్లలని ఉపాధ్యాయులను కేటాయించి మానిటరింగ్ చెయ్యాలని, సహ విద్యార్థుల సహాయం తో వెనుకబడిన విద్యార్థుల పురోగతి అయ్యేలా చూడాలన్నారు. ఎస్సే టు 2 ఫలితాలు విశ్లేషన చేస్తూ ఏ అంశాల్లో ఎంత మంది విద్యార్థులు వెనుకబడి వున్నారు వారి పురోగతికి ఏమి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు.సమృద్ధి కార్యక్రమం లో భాగంగా ఎర్ర గొల్ల పహాడ్ గణిత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గొని బహుమతి పొందగా ఈ సందర్భంగా వారిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఉపాధ్యాయుడు అవకాశము లభించినప్పుడు వివిధ స్థాయిలలో తమ ప్రతిభ నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమం లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తేజస్వి విద్యాశాఖ ఏడి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## వేప చెట్టు ను ఢీ కొన్న ద్విచక్ర వాహనం

**ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి**

**ఒకరి పరిస్థితి విషమం**

**రుద్రారం లో చోటు చేసుకున్న విషాదం**



మల్హార్, జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని చిగురుపల్లి లో ఓ ద్విచక్ర వాహనం అదుపు తప్పి వేప చెట్టును ఢీ కొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగ ఒకరు తీవ్రంగా గాయపడిన విషాదకర సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. మండలంలోని కిషన్రావుపల్లి గ్రామానికి చెందిన ఉస్కెమల్ల రాజ్ కుమార్, మహాముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన భట్టు వంశీ, బోర్లగూడేం గ్రామానికి చెందిన వాంకుడోత్ వినోద్ లు ముగ్గురు స్నేహితులు తమ ద్విచక్ర వాహనం పై రుద్రారం మీదుగా కిషన్రావుపల్లి గ్రామంలోని ఉస్కెమల్ల రాజ్ కుమార్ ఇంటికి వస్తుండగా చిగురుపల్లి సమీపంలో తమ బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న వేప చెట్టును బలంగా ఢీ కొట్టగా కిషన్రావుపల్లి గ్రామానికి చెందిన ఉస్కెమల్ల రాజ్



కుమార్ (24) తో పాటు మహాముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన భట్టు వంశీ అక్కడికక్కడే మృతి చెందారు. బోర్లగూడేం గ్రామానికి చెందిన వాంకుడోత్ వినోద్ కు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు 108 అంబులెన్సు లో భూపాలపల్లి జిల్లా వంద పడకల ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కొయ్యూరు ఎస్ఐ 2 రజన్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కేటీపీపీ పటేల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ




గణపురం రూరల్, జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య: కేటీపీపీ పటేల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ క్యాలెండర్ 2026 ఆవిష్కరణ కార్యక్రమం కేటిపిపి కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెల్పూర్ సర్పంచ్ కావటి రజిత రవీందర్ పటేల్ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు పటేల్ హాజరై పటేల్ కుటుంబాల ఐక్యత పరస్పర సహకారం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సంఘ కార్యక్రమాలు గ్రామ సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా పటేల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కేటీపీపీ పటేల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెంచాలా రాజు పటేల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శేషగిరి రావు పటేల్, కమిటీ సభ్యులు జగదీష్ పటేల్, కొత్త రాజేంద్ర పటేల్ ,సూర నరేందర్ పటేల్, సిలువేరు నరేందర్ పటేల్,ఉసికె రవీందర్ పటేల్ ,అల్లం రాజేందర్ పటేల్ ,కొండ శ్రీనివాస్ పటేల్, కట్ట శివరామకృష్ణ పటేల్ అలాగే మున్నూరు కాపు పటేల్ సంఘానికి చెందిన సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కర్రెగుట్టలపై సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటు




వెంకటాపురం నూగూరు జనవరి 20 సూర్య మేజర్ న్యూస్: ములుగుజిల్లా వెంకటాపురం, జనవరి20 వెంకటాపు రం పోలీస్ సర్కిల్ పరిధిలోని వాజేడు మండలం మురుమూరు పంచాయతీ పరిధి తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దులో ఉన్న కర్రె గుట్టలపై మంగళవారం కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో బేస్ క్యాంప్ను ఏర్పాటు చేయడం జరిగింది సిఆర్పిఎఫ్ దక్షిణ విభాగం ఐజి టి విక్రమ్ ప్రారంభిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మురుమూరు నుంచి పాముసూరు గుట్టల వరకు రహదారి నిర్మాణం చేపట్టి, 10 కుటుంబాలకు పైగా నివసిస్తున్న పాముసూరు గ్రామ సమీపంలో

## మావోయిస్టుల కదలికలకు చెక్ పెట్టే లక్ష్యంతో భద్రతా బలోపేతం




క్యాంప్ను నిర్మించారు. మావోయిస్టులు రక్షిత ప్రాంతంగా భావిస్తూ తలదాచుకునే కర్రెగుట్టలలో వారి కార్యకలాపాలను పూర్తిస్థాయిలో




అరికట్టేందుకు ఈ క్యాంప్ ఉపయో గపడుతుందని అధికారులు తెలపడం జరిగింది ఈ సందర్భంగా పాముసూరు గిరిజనులకు దుస్తులు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు క్యాంప్ ప్రారంభం నేపథ్యంలో ప్రాంతంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రేంజ్ డీఐజీ ఎన్హెచ్. అనిల్ మింజ్, 39బెలాటియన్ కమాండెంట్ ప్రశాంత్ శ్రీ వాత్సవ, ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎఫ్వో రాహుల్ కిషన్ జాదవ్, ఏఎస్పీ మనన్ భట్, 89బెటాలియన్ కమాండెంట్ ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.








# అరైవ్ అలైవ్ గోడ పత్రికా ఆవిష్కరణ

### తొర్రూర్ ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్

తొర్రూర్ జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): అరైవ్ అలైవ్ గోడ పత్రికను పోలీస్ సిబ్బందితో పాటు జర్నలిస్టులతో కలిసి తొర్రూర్ ఎస్సై గొల్లమూడి ఉపేందర్ ఆవిష్కరించారు.రోడ్డు పై భద్రత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత-అని తెలిపారు. పెద్ద-చిన్న వాహనాల ఛోదకులు రాత్రింబవళ్ళు రోడ్ల పై ప్రయాణిస్తున్న సమయాల్లో ప్రతి ఒక్కరు ప్రమాదల భారిన పడకుండా భాద్యతగా వాహనాలు నడపాల్సి ఉందని ఎస్సై పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతిష్టాత్మకమైన చర్యలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించింది అన్నారు. దాన్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం పకడ్బందిగా అమలు చేస్తున్న 'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఎస్సై ఉపేందర్ నిర్వహించారు. రోడ్డు వారోత్సవల్లో భాగంగా పోలీస్ సిబ్బంది, పత్రికేయులతో కలిసి గోడ పత్రికలు ఆవిష్కరించడంతో పాటు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించే విధంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై



మాట్లాడుతూ.. వాహనాలపై ప్రయాణించే వారు ఎంతటి వారైనా.. హెల్మెంట్, సీటు బెల్టు ధరించి మద్యం, పొగ తాగకుండా, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, రిజిస్ట్రేషన్ నకళ్ళ (జిరాక్స్) పేపర్లు వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ.. వాహన వేగాన్ని అదుపులో ఉంచుకునే అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నిర్లక్ష్యం కారణంగా అతి వేగంతో అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, మృత్యువు పాలవుతున్నారని, కొందరు ప్రమాదల భారిన పడి విగత జీవులుగా మంచలకే పరిమితం అవుతున్నారని, ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తన సామాజిక బాధ్యతగా గుర్తించి ట్రాఫిక్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఎస్సై తెలిపారు. ముఖ్యంగా విద్యాసంస్థల, దావఖానాలు, ఫంక్షన్ హాళ్ళ, దేవాలయాల, మూలంలుపుల వద్ద నిధనంగా తమ తమ వాహనాలను జాగ్రత్తగా నడుపుకోవాలని ఎస్సై తెలిపారు. పత్రికేయులు సైతం, వాహన ఛోదకులకు 'వేగం పనికిరానిది ప్రాణం తిరిగి రానిది' అంటూ.. అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో ముందుండాలి

### సర్పంచ్ మోహన్ రావు



తాడ్వాయి జనవరి 20మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని కాటాపూర్ సర్పంచ్ దిడ్డి మోహన్ రావు కోరారు.తాడ్వాయి మండలంలో ని కాటాపూర్ గ్రామంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కాటాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ లో ఆటల పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలు సాధించాలన్నారు. క్రీడలతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రీడల్లో తమ నైపుణ్యం ప్రదర్శించి చదువుకున్న పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అనంతరం కాటాపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు బాలింతలకు కిశోర బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా అందించాలని సూచించారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హసన్ పర్తి ఈటిసిలో సర్పంచులకు శిక్షణ**
**కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**





హసన్ పర్తి, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచులు తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని టిటిడిసిలో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అధికారాలు, విధులు, బాధ్యతలు, పరిమితులపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ నెల 19 నుండి 23వ తేదీ వరకు జిల్లాలోని ఐదు మండలాలైన భీమదేవరపల్లి, కమలాపూర్, నడికూడ, ఆత్మకూరు, శాయంపేట మండలాలకు చెందిన 103 మంది సర్పంచులకు గ్రామ పంచాయతీల నిర్వహణలో సర్పంచుల విధులు, బాధ్యతలు, తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం రెండో రోజు కొనసాగగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న సర్పంచ్ లతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామాలను అభివృద్ధిలో ముందు నిలిపి మంచి పేరును తీసుకురావాలన్నారు. సంబంధిత గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై సర్పంచులు దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా సర్పంచులు తమ విధులు బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచులు పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామాలను స్వచ్ఛ తెలంగాణ దిశగా కృషి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి రూపురేఖలు సర్పంచులతో సాధ్యమని తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఈటీసీ ప్రిన్సిపల్ కౌసల్య దేవి, డీఎల్పీవోలు రవిబాబు, గంగా భవాని, ఎంపీడీవోలు రామకృష్ణ, అనిల్ కుమార్, ఎంపీవోలు రంగా చారి,చేతన్ కుమార్, రంజిత్, యోగితా, మార్గవి, ఐఈసీ కో ఆర్డినేటర్ సంపత్ కుమార్ తో పాటు సర్పంచ్ లు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఎంపికైన కేంద్రాలను గుర్తించాలి

**గంగారం మండలం దేశంలోనే ప్రథమ స్థానం**

**చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం**






మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 20మేజర్ న్యూస్):ఆకాంక్షిత మండలాల అభివృద్ధికి ఎంపికైన కేంద్రాలను గుర్తించి నిధులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని న్యూఢిల్లీలోని నీతి అయోగ్ కార్యాలయం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం అన్నారు .మంగళవారంన్యూఢిల్లీలోని నీతి అయోగ్ కార్యాలయం నుండి చీఫ్ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం (ఆస్పిరేషనల్ బ్లాక్) ఆకాంక్షిత మండలాల జిల్లాల కలెక్టర్లతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల ఆమోదం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టరేట్లోని ఎన్ఐసి సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల ఆకాంక్షిత మండలాలు (ఆస్పిరేషనల్ బ్లాక్) అభివృద్ధికి ఎంపిక అయిన కేంద్రాలను గుర్తించి నిధులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.జిల్లాలోని గంగా రం మండలం ఆకాంక్షిత మండలాలలో దేశంలోనే 2024, డిసెంబర్ మాసం లో డెల్టా ర్యాంకింగ్ లో దేశంలోనే ప్రథమ స్థానం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక కాబడినదని, అందులో భాగంగానే మండల పరిధిలో హెల్త్ ,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై అభివృద్ధి దిశగా క్షేత్రస్థాయి లో పనిచేయాలని ఆయన సూచించారు.గంగారం మండల పరిధిలోని ప్రజల సౌకర్యార్థం నూతన అంగన్వాడి భవన నిర్మాణం, ఇప్ప పువ్వు లడ్డు తయారీ కేంద్రం, క్షేత్రస్థాయిలో ఆరోగ్య పరిరక్షణ సామర్థ్యం పెంచడం కోసం అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను చేరుకోవాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ హల్కే, జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్, సిడిపిఓ శిరీష, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు

# పటిష్టమైన చర్యలు చేపట్టాలి



**జిల్లా కలెక్టర్ డా సత్య శారద**

వరంగల్, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో మత్తు పదార్థాలు, మారకద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టి కృషిచేసి యువత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి అంకిత్ కుమార్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యల తో మత్తు పదార్థాల కు అలవాటు పడితే కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు. విద్యా సంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగాగంజాయి ఇతర మత్తు పదార్థాల ను విక్రయిస్తున్న అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీకి సూచనలు చేశారు . జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించేలా చర్యలు సుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ను ఆదేశించారు. జిల్లాలో మారు మూల ప్రాంతాల రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా ఏవైనా చర్యలు తీసుకునేందుకు తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమామస్పదమైన రైతులు ఉన్నట్లు ఐతే కౌన్సిలింగ్ ఇప్పించాలనిజిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. సమావేశంలో వరంగల్ ,నర్సంపేట ఆర్డిఓలు,సుమ, ఉమారాణి, ఏసిపిలు మామునూర్ వెంకటేష్, ఏసీపీ నర్సంపేట రవీందర్ రెడ్డి, ఏసిపి వర్ధన్నపేట నర్సయ్య, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అరటి సాగుపై రైతులకు అవగాహన



గీసుగొండ జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కోనయమాకుల గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో అరటి సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రాజకుమార్ అరటిలో పోషక యాజమాన్యం మరియు ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు. అరటిలో మొదటి 6 నెలలు పాటు ఇచ్చే పోషకాలు ఎంతో కీలకమని,అరటి పంట కాలంలో ఒక మొక్కకి 200:50:200 గ్రా ఎన్.పై.కె ని ఇచ్చే ఎరువులు వేసుకోవాలన్నారు.పిలకలు నాటిన మొదటి 35 రోజులలో భాస్వరం సంబంధిత ఎరువులు వేసుకోవాలి.30 నుండి 40 రోజుల వ్యవధితో 4 దఫలలో నత్రజని మరియు పొటాష్ ఎరువులను వేసుకోవాలి.సూక్ష్మ పోషకాల మిశ్రమం 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి.అదేవిధంగా అరటిలో వచ్చే చీడపీడలు మరియు తెగుళ్ళకి సంబంధించిన వివరాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు రైతుల్ని ఉద్దేశించి అరటి తోటలో వేసుకోవలసిన ఎరువులు డ్రిప్పు,పటిగేషన్ విధానం గురించి వివరించారు.అధిక ఆదాయం వచ్చే దిశగా ముందుకు వెళ్లాలని సూచిం చారు.మండలంలో కొత్తగా ఆయిల్ పామ్ వేసే రైతులకు ఆయిల్ ఫామ్ యొక్క లాభాలను,ప్రభుత్వ రాయితీలను వివరించారు.ఉద్యాన అధికారి తిరుపతి మాట్లాడుతూ అరటికి డ్రిప్,మల్చింగ్,బంచ్ ఫ్రూట్ కవర్, ప్లాస్టిక్ క్రేట్స్, తైవాన్ స్ప్రేయర్స్ , పవర్ వీడర్, బ్రష్ కట్టర్ కి రాయితీలు ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.ఆసక్తి గల రైతులు మొబైల్ నెంబర్లు 8977714060 తిరుపతి,వేణు కుమార్ 9000534596 సంప్రదించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు రాజకుమార్,ఉద్యాన శాఖ అధికారి తిరుపతి, ఉద్యాన విస్తరణ అధికారి వేణు కుమార్,ఆయిల్ పామ్ ఫీల్ ఆఫీసర్ దీపక్, గ్రామ సర్పంచ్ వజ్ర రాజు,రైతులు శిరీషే గోపాల్,రహీం, మహిబెల్లి,డోల రాజు,పోలీసు శంకర్ రావు,లింగంపల్లి నూతన్ ప్రసాద్, డోలే రాజేశ్వర్ రావు,బొమ్మినేని రాజిరెడ్డి,జక్కుల సంపత్,బానోతు దేవసింగు ,కండారి రాజు,గీసుకొండ కొమ్మల విశ్వనాథపురం ధర్మారం రైతులు పాల్గొన్నారు.

## మహా ముత్తారం ప్రజలు ఆనందంగా ఉండాలని సర్పంచ్ పూజలు



మహా ముత్తారం జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ కొలుపులో భాగంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మహా ముత్తారం గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో, ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్న, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గొర్ల బాపు.. ఆయనతోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

మహా ముత్తారం జనవరి 2 మేజర్ ని సూర్య: తక్కువ ధరకు వాహనాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో ఒకరిపై కేసు నమోదు అయినట్లు. మహా ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ , తెలిపారు వివరాల ప్రకారం. మహా ముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన బొబ్బి వినోద్ కుమార్, మాదారం గ్రామానికి చెందిన పంతకాని సంజీవ్ లకు అశోక్ లీలాండ్ ట్రాలీ వాహనం, ట్రాక్టర్ ను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మత్స్య శాఖలో ఇప్పిస్తానని ములుగు పెల్లి గ్రామానికి చెందిన భూతం మధుకర్ డబ్బు తీసుకుని మోసం చేశాడు. బాధితులు ఇద్దరునుండి లక్షా నలభై వేల రూపాయలు తీసుకున్నాడు. రెండేళ్లు గడిచినప్పటికీ డబ్బు తిరిగి ఇవ్వలేదు.బాధితుడు బొబ్బిలి వినోద్ కుమార్ ఫిర్యాదు మేరకు భూతం మధుకర్ పై కేసు నమోదు చేయడమైనది.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యం లో దుప్పట్లు, దుస్తులు పంపిణీ

వెంకటాపురం నూగూరు జనవరి 20 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మంగళవారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేద ఆదివాసీలకు దుప్ప ట్లు, దుస్తులను అందజేయడం జరిగింది . ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ , ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు టి ఎస్ దివాకర ఆదేశాలు , అభయ ఫౌండేషన్ సహకారం తో వెంకటాపురం మండలం సూరవీడు పంచాయతీ లోని కొండాపురం గ్రామం లోనీ సుమారు 20 కుటుంబాలకు దుప్పట్లు, దుస్తులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఇర్పా మురళి , ఉప సర్పంచ్ కొర్సా మురళి జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ చెరుకూరి సతీష్ లు ఆదివాసి నీరు పేదలకు దుప్పట్లు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మురళి మాట్లాడుతూ రెడ్





క్రాస్ సొసైటీ సేవలు మారుమూల మండలమైన వెంకటాపురం లోని కొండాపురం గ్రామం లో నిరుపేద ఆదివాసులకు దుస్తులు దుప్పట్లు అందజేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించటం గొప్ప విషయమని వెంకటాపురం లో మరిన్ని మారుమూర ప్రాంతాలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. 20 కుటుంబాలకు పంపించిన 6 కుర్తాలు. 44 పిన్నోస్ ,44 బ్లౌజ్ లు.16 బ్లాంకెట్స్. 44 నెక్కర్స్.6 పైజామాలు, 26 ట్రవుసెస్.66 షరట్స్ తదితర రకాల దుస్తులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , యువత పాల్గొన్నారు.



# ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలకు ఉట్టిపడేలా అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణం పనులు

### వనదేవతలకు మొక్కులు వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి కడియం శ్రీహరి

తాడ్వాయి జనవరి 20మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెల పునర్నిర్మాణం ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలకు ఉట్టిపడేలా ఏర్పాటు చేశారని ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉందని వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి దంపతులు అమ్మవార్లకు పసుపు, కుంకుమలు,ఎత్తు బంగారం మొక్కు చెల్లించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనానంతరం ఎంపీ, ఎమ్మెల్యే లకు ఆలయ



మర్యాదల ప్రకారం పూజారులు అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర నూతన వైభవాన్ని సంతరించుకుందని అన్నారు. వెయ్యి



సంవత్సరాల పాటు నిలిచిపోయేలా గద్దెల ప్రాంగణాన్ని ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా పునర్నిర్మాణం చేయడం మహా అద్భుతంగా ఉందని కొనియాడారు. మేడారం మహా జాతరను ఇంత గొప్పగా అభివృద్ధి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన, ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన బిడ్డల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 250 కోట్లతో మేడారంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు.అడవి తల్లుల చరిత్రను చాటి చెప్పేలా, కోయ సంస్కృతికి అద్దం పట్టే విధంగా అనేక శిల్పాలు, బొమ్మలు రూపుదిద్దుకున్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు జాతర సమయంలో మాత్రమే భక్తులు వచ్చేవారని, ప్రస్తుతం ఏడాది పొడవునా భక్తులు వస్తుండటంతో శాశ్వత ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆరు పర్యాయాలు మేడారం జాతర ఏర్పాట్లను పర్యవేక్షించి, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామని గుర్తు చేశారు. అయితే వాటన్నింటికన్నా మిన్నగా కాంగ్రెస్ ప్రభుత్వం మేడారం మహా జాతర అభివృద్ధి చేపట్టిందని స్పష్టం చేశారు.

### మేడారం జాతరపై కేంద్ర ప్రభుత్వ వివక్ష



ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ఉత్తరాది ఆలయాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, కోట్లాది మంది ప్రజలు, గిరిజనుల దక్షిణాది కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారానికి మాత్రం నామమాత్రపు నిధులు కూడా కేటాయించకపోవడం దురదృష్టకరమని అన్నారు.మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా ఇవ్వాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇది గిరిజన సంస్కృతిని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వివక్షను వీడి, కోట్లాది ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

### స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా ఏళ్ళ మధుసూదన్



ములుగు, జనవరి 20 (మేజర్ న్యూస్ సూర్య): సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగు లను ఎలాంటి వివక్ష లేకుండా వెంటనే రెగ్యులరైజ్ చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ ఒక ప్రకటన లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ – తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష పరిధిలో మొత్తం 27,168 పోస్టులు ఉండగా, ప్రస్తుతం 25,728 మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారని, వీరిలో కేవలం 1,890 మంది మాత్రమే ఔట్ సోర్సింగ్ విధానంలో కొన సాగుతున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సముచిత వేతనాలు లేకుండా నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు పాఠశాలల నిర్వహణలో, విద్యా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అయినా వారికి నెలకు కేవలం రూ.11 వేల నుంచి రూ.25 వేల వరకు మాత్రమే వేతనాలు ఉన్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేతనాలతో కుటుంబాలను పోషించడం కష్టమని పేర్కొన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి గతంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు వారిని రెగ్యులరైజ్ చేయాలని అలాగే సమ్మె కాలంలో కోల్పోయిన వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల విధి నిర్వహణలో కేజీబీవీ ఉద్యోగిని మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఆమె కుటుంబానికి తక్షణమే ఎక్స్గ్రేషియా మంజూరు చేసి, ప్రభుత్వ పరంగా పూర్తి భరోసా కల్పించాలని కోరారు.

# జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సమావేశం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య, జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సమావేశంమంగళవారం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు విజయ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, సంఘ కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి సునీల్, అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు రాజేందర్, సంతోష్ కుమార్, ఇందిర, స్వాతి, మల్లేశ్వరి, సమ్మయ్య, శ్రీనివాస్, బాలు నాయక్, భరత్ ఆనంద్, శ్రీజ, తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. అలాగే, రాబోయే రోజుల్లో చేపట్టనున్న కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి

తాడ్వాయి జనవరి 20మేజర్ న్యూస్ సూర్య : నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణ్ అన్నారు.మంగళవారం మండలంలోని కామరం పిటి గ్రామానికి చెందిన రేగ సాంబశివ రావు ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా గతంలో తల్లిని కోల్పోయి అనాథలుగా మారిన రేగ సిద్దు,అర్చన కు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య సునీల్ దొర అండగా ఉంటూ వారి కుటుంబానికి క్వింటాల్ వంద కేజీల బియ్యం10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. వారి కుటుంబానికి మంత్రి సీతక్క అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. వారి వెంట సర్పంచ్ సావిత్రి,ఉప సర్పంచ్ రేగ అనిల్ కుమార్,మాజీ ఎంపీటీసీ కవిత కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# భూముల రీ సర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు




టేకుమట్ల జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న భూముల రీ సర్వే ప్రక్రియను ప్రజలు గ్రామసభల ద్వారా దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగారీసర్వే ప్రక్రియపై గ్రామసభల నిర్వహణ జిల్లాలో రీసర్వే కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతో మంగళవారం టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (వి) గ్రామంలో స్థానిక తహసిల్దార్ కే విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామసభకు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. సంబంధిత గ్రామాల సర్పంచులు, ఆర్డీఓ, తహసిల్దార్ తో పాటు రెవెన్యూ ,సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల్లో రీసర్వే నిర్వహణ విధానం, దాని ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై విపులంగా వివరించారు. రీసర్వే ద్వారా పొలాల గట్టు హద్దులు ఖచ్చితంగా నిర్ణయించడం, గ్రామ నక్షాలు సిద్ధం చేయడం, భూ వివాదాలను నివారించడం వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులు తమ సందేహాలు, అభ్యంతరాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించారు. ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే కార్యక్రమానికి గ్రామ ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ ఏడీ కుసుమ కుమారి రామకృష్ణాపూర్ (వి ) సర్పంచ్ నాంపల్లి వీరేశం, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ బాబు, రెవిన్యూ సిబ్బంది, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# మహాదేవపూర్ లో ఆపరేషన్ స్మైల్

మహదేవపూర్ జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీసులు, ఐసి డి ఎస్ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 20 మంది విద్యార్థులు పాఠశాలలకు రాకుండా ఇంటివద్ద వున్న విద్యార్థులను ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం లో భాగంగా కొయ్యూరు రెండవ ఎస్సై రజన్ కుమార్, కాటారం ఏఎస్ఐ సుధీర్ కుమార్ మహాదేవపూర్ అంగన్వాడీ సూపర్ వైజర్ స్పందన లు విద్యార్థులను తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించి విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్పందన మరియు ఇతర పోలీస్ సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విరసం 30వ మహాసభలను విజయవంతం చేయండి

### విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బాలసాని రాజయ్య

మల్హర్, జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 24, 25 తేదీల్లో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విప్లవ రచయితల సంఘం (విరసం) 30వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని కొమరం బీమ్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నాయకులతో కలిసి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. విరసం,నేత మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విప్లవోద్యమ దశలన్నింట్లో విరసం చురుగ్గా పని చేస్తోందన్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం రైతాంగ పోరాటాలు వసంత మేఘగర్జన వెలుగులో పుట్టిన విరసం భావజాల సాంస్కృతిక రంగాల్లో వర్గ పోరాట రాజకీయాలను కొనసాగిస్తోందని అన్నారు. సమాజంలో నెలకొన్న సామాజిక అసమానతలు, కులం, మత పీడనలకు వ్యతిరేకంగా వివిధ కళారూపాలు, కథలు,కవిత్వం, నవలలు, సాహిత్యం ద్వారా దీర్ఘకాల ప్రజాపంథా, వర్గ పోరాట ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తున్నదని అన్నారు. ఈ మహాసభలకు ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్,



తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు, ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, తుడుందెబ్బ జిల్లా నాయకుడు గుంటి బాపు, ముదిరాజు మహాసభ జిల్లా నాయకులు అక్కినివేని సమ్మయ్య ముదిరాజ్, యాదవ్ మహాసభ జిల్లా నాయకుడు పంచిక మల్లేష్ యాదవ్, ఆదివాసి మహిళా నాయకురాలు గడ్డం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాబాటతో విద్యుత్ సమస్యల పరిష్కారం



స్టేషన్ ఘనపూర్, జనవరి 20,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో గ్రామ సర్పంచ్ మందపురం రాణి అనిల్ గౌడ్ తో కలిసి లైన్ స్పెక్టర్ లకావత్ కాలురామ్ మంగళవారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తిన వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఓవర్లోడ్ ట్రాన్స్ఫార్మర్లు,తుప్పు పట్టిన,పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి,లోఓల్టేజ్, ఓవర్లోడ్ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేపడతామనితెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల పర్శరాములు,వార్డు సభ్యులు, లైన్మెన్ దుబ్బాక సాయి బాబు, అసిస్టెంట్ లైన్మెన్ జి.సురేందర్,అన్మ్యాండ్ వర్కర్ ప్రణయ్ ,వినియోగదారులు బి.లక్ష్మారెడ్డి,మధుసూదన్ రెడ్డి,కే.మల్లయ్య,ఉప్పలయ్య, దాసరి రాజు,ఎల్లయ్య, ఎల్.సోమయ్య,కుమార్,ఎం.రమేష్,జే.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ లో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



మహదేవపూర్ జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య యువజన సంఘ భవనంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం. తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహిళలు లలిత సహస్ర పారాయణం పటించారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, ఆకుల రామదాసు, ప్రధాన కార్యదర్శి ముక్తి మనోజ్ ,కోశాధికారి ఇమ్మడి జగదీశ్వర్ తో పాటు ఆర్య వైశ్యులు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## కొయ్యూరు ఎస్ఐ ని సన్మానించిన పెద్దతూండ్ల సర్పంచ్ బండారి నర్సింగరావు




మల్హార్, జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల గ్రామ సర్పంచ్ బండారి నర్సింగ రావు మంగళవారం కొయ్యూరు ఎస్ఐ వడ్ల కొండ నరేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండారి నర్సింగ రావు పెద్దతూండ్ల గ్రామంలోని పలు సమస్యల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్ల రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు తాటికొండ కేశవచారి, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో ఆర్టీసీ కంటోన్మెంట్ డిపో

### సర్పంచ్ శ్యామ్ రావు చొరవతో ఏర్పాటు

జెడి మల్లంపల్లి, జనవరి 20 (మేజర్ న్యూస్ సూర్య): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం చేసుకునే ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు మల్లంపల్లి సర్పంచ్ శ్యామ్ రావు, పాలకవర్గం చేసిన కృషి ఫలించింది. మల్లంపల్లి మండల ప్రజల సురక్షిత ప్రయాణం కొరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు కై కాచిగూడ డిపో మేనేజర్ తో కే కవితతో సంప్రదించి మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సురక్షిత ప్రయాణం కొరకు కృషి చేయాలని కోరగా మండల ప్రజలకు డిపో మేనేజర్ హామీ





ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు, ఉపసర్పంచ్ అంకం సురేష్, చెనిగచెర్ల డిపో మేనేజర్ కే కవిత, కోషాయిగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్ వి వేణుగోపాల్, కంట్రోల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీపతి, వరంగల్ టు డిపో కంట్రోలర్ కొంగరి రాజు నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ పాలకవర్గం సూచన మేరకు మల్లంపల్లి గ్రామపంచాయతీ అంగడి ఆవరణ లో చేయడం జరిగింది. మల్లంపల్లి టు మేడారం గొర్ల అంగడి ప్రదేశాన్ని జాతర నిమిత్తం బస్సులు నడుపుటకు డిపో ఏర్పాటును పరిశీలించడం జరిగింది.

## తాడిచెర్ల లో ఘనంగా సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



మల్హర్, జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం సిఎం కప్ క్రీడా పోటీలను తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరక ఉల్లాసంతో పాటు ఒత్తిడి దూరం అవుతుందని అన్నారు. అనంతరం సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు తిర్రి అశోక్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొయ్యూరు ఉప సర్పంచ్ సవేందర్ కు సన్మానం



మల్హర్, జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి స్కూల్ కరస్పాండెంట్ సుదర్శనన్ ఆధ్వర్యంలో మంగళవారం కొయ్యూరు ఉప సర్పంచ్ లకవత్ సవేందర్ ను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం విశ్వదీప్తి స్కూల్ లో చిన్నారులకు నిర్వహించిన క్రీడా పోటీలను ఉప సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు దో హదం చేస్తాయని చదువుతో పాటు క్రీడలు అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప్తి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

మహాదేవపూర్. జనవరి 20.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాజమౌళి రెడ్ మీ సెల్ ఫోన్, సూరారం గ్రామానికి చెందిన కాగితపు కిరణ్ ల సెల్ ఫోనులు పోగొట్టుకున్నారు. వీరు మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోగా మహాదేవపూర్ పోలీసులు సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోనులను కనుగొని బాధితులకు మహాదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ అందజేశారు.

## మంచినీటి సరఫరా కోసం, మోటారు, మరియు విద్యుత్ పరికరం



మహా ముత్తారం జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం, యామన్ పల్లి గ్రామంలోని,7వ వార్డుకు మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ మోటార్ మరియు, స్టాటర్ చెడిపోవడంతో, మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది దీంతో నూతనంగా ఎన్నికైన సర్పంచి, అట్టెం రమేష్, కొత్త మోటార్ మరియు,కరెంటు, స్టార్టర్ ను బిగించి మంచినీటికి అంతరాయం కలగకుండా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి జాప్యం ప్రభుత్వానికి ఆలస్యం అమృతం విషం వంటిది

### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవి వీరభద్రం

ఏటూరునాగారం,జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య:ఉపాధ్యాయులకు పీఆర్సి అమలు చేయడంలో ప్రభుత్వ జాప్యం సరికాదని,సుదీర్ఘ జాప్యం రాష్ట్ర ప్రభుత్వానికి 'ఆలస్యం అమృతం విషం' వంటిదని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్టీయు (స్టేట్ టీచర్స్ యూనియన్) మండల ప్రత్యేక సమావేశానికి హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక కారణాలు చూపించి సుదీర్ఘకాలంగా పిఆర్సి (పే రివిజన్ కమిషన్) అమలు జాప్యం చేయడం సరికాదన్నారు. పిఆర్సి ని 1 జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉండగా, 2 అక్టోబర్ 2023 నాడు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలుపై విడుదల చేసిన జీవో ఎంఎస్ నం.159 నేటికి అమలుకు నోచుకోలేకపోవడం ఉపాధ్యాయులకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగించే అంశమన్నారు.ఉపాధ్యాయ, ఉద్యోగులు కోరి మరీ తెచ్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సిని వెంటనే వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక జాప్యం భవిష్యత్తులో ఉపాధ్యాయ,ఉద్యోగులకు ప్రభుత్వం పట్ల వ్యతిరేకత కలిగి నష్టం చేకూర్చగలదని, ఇది ప్రభుత్వానికి 'ఆలస్యం అమృతం విషం' గా పరిణమిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సిని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ చేపడతామని




ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడప రాజేందర్,వాంకుడోత్ రాంబాబు,అసోసియేట్ అధ్యక్షులు పోతు రాజశేఖర్,ఉపాధ్యక్షులు ఏ.సుమన్,జిల్లా ఉపాధ్యక్షులు ఉట్నూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



### - ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా కాంతి పథకం కింద చేపట్టిన మహిళలకు చీరల పంపిణీ కార్యక్ర మానికి ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. గత బిఆరచవతీతీచస్ ప్రభుత్వంలో ఇచ్చినటు వంటి నాణ్యత లేని చీరలు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడు చులకు మంచి నాణ్యత మైన చేనేత చీరలను పంపిణీ చేయడం జరుగుతుందనీ అన్నారు. డ్వాక్రా గ్రూపులో ఉన్నటువంటి సభ్యులకే కాకుండా 18 సంవత్స రాలు నిండిన గ్రూపులో లేకున్నా అందరికీ చీరలు ఇవ్వడం జరుగుతుందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని పథకాలను మహిళల పేర్లు పెట్టడం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే టువంటి ఉద్దేశంతో మహిళా గ్రూపులకు ఆర్టీసీ బస్సులను అద్దెకిస్తూ వాటి ద్వారా వచ్చిన లాభాలను గ్రూపు సభ్యులకే చెందే విధంగా నిర్ణయం తీసుకొని, అదేవిధంగా సోలార్ విద్యుత్తు కూడా గ్రూపులకు కేటాయిస్తూ, మహిళ ఆర్థిక సాధికారత సాధించే విధంగా ప్రభుత్వం వారి వెన్నంటి ఉండడం చాలా గొప్ప విషయం అన్నారు. గత నాలుగు నెలల కాలంలో కేసముద్రం మండలంలోని డ్వాక్రా గ్రూపులకు రావలసిన పావులా వడ్డీని ఆరు కోట్ల 81 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందనీ ,అదేవిధంగా అమీనాపురంలో రెండు కోట్లతో స్త్రీ శక్తి భవనాన్ని నిర్మించడానికి నిధులను మంజూరు చేయడం జరిగిందనీ ,అతి త్వరలో నిర్మాణ పనులు చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కేసముద్రం మున్సిపాలిటీ చేయడమే కాకుండా 300 నుంచి 400 కోట్ల రూపాయలను ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహాయ సహకారాలతో మంజూరు చేయించుకుని కేసముద్రం యొక్క అభివృద్ధిని పరుగులు పెట్టించడం జరుగుతుందనీ,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లయితే మీ ప్రాంత అభివృద్ధిని మహిళా అభివృద్ధిని ఇండ్లు లేని అందరికీ ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని మీరు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించవలసినదిగా కోరుచున్నానని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,ఎమ్మార్వో వివేక్,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, మేకల వీరన్న ఓబీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్, బండారు వెంకన్న ఎక్స్ పిఎసిఎస్ చైర్మన్, నీలం దుర్గేష్ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు, బట్టు శ్రీనివాస్ మాజీ సర్పంచ్, బండారు దయాకర్, కూరెల్లి సతీష్ ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు, పోలేపాక నాగరాజు, కల్లెం శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయుబ్ ఖాన్, సామ సుధాకర్ రెడ్డి, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, వేల్పుగొండ ఏలియా, లింగాల నేతాజీ, లాకావత్ బాలు నాయక్, ఆరిద్రపు శ్రీనివాస్, ఆరిద్రపు కుమార్,తరాల వీరేష్ యాదవ్, డ్వాక్రా గ్రూప్ సిబ్బంది కొంగర రామ్మూర్తి, స్వర్ణలత అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

- ఖానాపూరం మండల అధికారులు
- ఎంపీడీఓ అద్వైత,ఎంఆర్ఓ రమేష్, ఎస్సై రఘుపతి







ఖానాపూరం సూర్య (మేజర్ న్యూస్) ఖానాపూరం మండలంలో సూర్య దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. పోలీస్ కార్యాలయ, తాసిల్దార్ కార్యాలయం, మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సంబంధిత అధికారుల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సూర్య దినపత్రిక రిపోర్టర్ ప్రవీణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజానికి అద్దంలా పనిచేస్తూ ప్రజా సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా సేవలు ప్రశంసనీయమని తెలిపారు. నైతిక విలువలు పాటిస్తూ, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువచ్చే బాధ్యత మీడియాపై ఉందని పేర్కొన్నారు. అలాగే మండలం పోలీస్, రెవిన్యూ, మండలం ప్రజా పరిషత్ శాఖ మరియు మీడియా మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఇరు విభాగాలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని మండల అధికారులు స్పష్టం చేశారు. మీడియా సహకారం ఎంతో అవసరమని తెలిపారు., ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, నిజాయితీగా వార్తలను ప్రజలకు అందించేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మండల శాఖ రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్ శాఖ సమన్వయంతో ప్రజాహిత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# బిజెపి పార్టీకి రాజీనామా బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు





నర్సంపేట జనవరి 20, సూర్య ( మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీలోని ఐదవ వార్డుకు చెందిన బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ కందికొండ శ్రీనివాస్ గా ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాడానికి పట్టణ ప్రజలు, కులాలకు మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకమై ఐక్యతతో బీఆర్ఎస్ పార్టీ గెలుపును కోరుతున్నారు కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఉన్న బిజెపి,కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేసిన పార్టీలే. రెండు జాతీయ పార్టీలు అమలు కాని హామీలు ఇచ్చి తెలంగాణలో ఓట్లు వేయించుకొని ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసినవారే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా రవీందర్ రావు ఎన్నిక

### -మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట జనవరి 20, సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ లోకి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో చేరడంతో, బిఆరచవతీతీచస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ,బీఆర్ఎస్ పార్టీ నేత తక్కల్లపల్లి రవీందర్ రావుని నియోజకవర్గ కోఆర్డినేటర్ గా. బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం తథ్యం

## - జిల్లా ఏసీజీఈ మందుల శ్రీరాములు



కేసముద్రం,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే విజయం తథ్యం అని మహబూబాబాద్ జిల్లా ఏసీజీఈ, జిల్లా ఎసచవతీతీచస్సీ మానిటరింగ్ టీం సభ్యులు మందుల శ్రీరాములు అన్నారు.మంగళవారం కేసముద్రం మండలంలోని తాళ్ళపూసపల్లి ఉన్నత పాఠశాలను జిల్లా ఏసీజీఈ మందుల శ్రీరాములు సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో 10వ,తరగతి సిలబస్ పూర్తి అయినదా. రివిజన్ మొదలైందా.. అని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్యను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రత్యేక పరీక్షల, ప్రత్యేక తరగతుల నిర్వహణ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరయ్యేలా చూడాలని సూచించారు. అనంతరం ఏసీజీఈ మందుల శ్రీరాములు 10వ, తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంటిదని,విద్యార్థులు అందరూ అశ్రద్ధ చేయకుండా శ్రద్ధగా చదువుకోవాలని, ట్రిపుల్ ఐటీ బాసర లో సీటు పొందేలా చదవాలని, ఎసచవతీతీచస్సి పరీక్షల వరకు గల సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిం చారు.టైం టేబుల్ తయారు చేసుకుని తదనుగుణంగా ప్రిపరేషన్ కొనసాగించాలని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, ఉపాధ్యాయులు డి. వెంకన్న , ఎస్.నరేష్ కుమార్, జి.శ్రీనివాస్,జి. గోపి కృష్ణ, ఎం.జావిదుల్లా బేగ్, టి.భార్గవి,జే.వీర స్వామి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలి

- ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య...
- ఎస్ఎస్సీ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందజేసిన మడుపు రవీందర్
- కిచెన్ షెడ్ వరండా నిర్మాణానికి రూ.15 వేల విరాళం అందజేసిన టీచర్ ఎండి ఫహీం



కేసముద్రం,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. మంగళవారం విశ్రాంత ఉపాధ్యాయులు మడుపు రవీందర్ పాఠశాలలోని 25 మంది ఎస్ఎస్సీ విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనుకయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను సద్విని యోగం చేసుకొని వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందజేసిన మడుపు రవీందర్ పలువురికి మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. అదేవిధంగా రవీందర్ గత సంవత్సరం ఐదు సైకిళ్ల కొనుగోలుకు తనవంతు సహాయంగా రూ.10 వేలు విరాళం అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలోని కిచెన్ షెడ్ వరండా నిర్మాణానికి పాఠశాలలో హిందీ బోధన చేస్తున్న ఉపాధ్యాయు రాలు ఎండి ఫహీం తన వంతు విరాళంగా రూ.15 వేలు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య దాతలు మడుపు రవీందర్, హిందీ టీచర్ ఎండి ఫహీం కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు మడుపు రవీందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి వెంకన్న, ఎస్ నరేష్ కుమార్, జి శ్రీనివాస్, జి గోపికృష్ణ, ఎం జావిదుల్లా బేగ్, టి భార్గవి,జే. వీరస్వామి తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్

## - ఎస్ఎఫ్ఐ తన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్ఐ సృజన్ కుమార్



దేవరుప్పుల జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రచురించిన ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండర్ ను మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ ఆధ్వర్యంలో స్థానిక ఎసచవతీతీచ సృజన్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలలో కీలకపాత్ర పోషిస్తూ విద్యార్థుల సమస్యలు, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులను ఆయన అభినందించారు. దేశ భవిష్యత్తు, నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమైనదని మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిర్మూలనలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఎవరైనా పత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వివరాలను వెంటనే పోలీస్ శాఖకు అందజేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య కానిస్టేబుల్ లు యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పై భద్రత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎస్సై సాయి కుమార్
- అవగాహన కలిగిస్తున్న పోలీసులు





గార్ల, 20 జనవరి సూర్య (మేజర్ న్యూస్) పెద్ద-చిన్న వాహనాల ఛోదకులు రాత్రింబవళ్ళు రోడ్ల పై ప్రయాణిస్తున్న సమయాల్లో ప్రతి ఒక్కరు ప్రమాదల భారిన పడకుండా భాద్యతగా గుర్తించాల్సిన ఎంతైన ఉందని ఎస్సై బీ సాయి కుమార్ పిలుపునిచ్చారు. తలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గాను అత్యంత లక్ష్యంతో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించి, పకడ్బందిగా అమలు చేస్తున్న "అరైవ్ అలైవ్" అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్ స్టాప్ వద్ద ఎస్సై సాయి కుమార్ రోడ్డు వారోత్సవల్లో భాగంగా మండల ప్రముఖులు, పత్రికేయులతో కలిసి గోడ పత్రికలు ఆవిష్కరించడంతో పాటు స్వయంగా గోడలకు అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలపై ప్రయాణించే వారు ఎంతటి వారైనా.. హెల్మెంట్, సీటు బెల్టు ధరించి మద్యం, పొగ తాగకుండా, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, రిజిస్ట్రేషన్ నకళ్ళ (జిరాక్స్) పేపర్లు వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ.. వాహన వేగాన్ని అదుపులో ఉంచుకునే అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నిర్లక్ష్యం కారణంగా అతి వేగంతో రోజు వారీగా అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, మృత్యువు పాలవుతున్నారని, కొందరు ప్రమాదల భారిన పడి విగత జీవులుగా మంచలకే పరిమితం అవుతున్నారని, నిదానమే ప్రధానంగా గర్తించి, నడుచుకోవాలని ఎస్సై హెచ్చరించారు. ముఖ్యంగా విద్యాసంస్థల, దావఖానాల, ఫంక్షన్ హాళ్ళ, దేవాలయాల, మూలంలుపుల వద్ద నిధనంగా తమ తమ వాహనాలను నడుపుకోవాలని ఎస్సై తెలిపారు. పత్రికేయులు సైతం వాహన ఛోదకులకు "వేగం కన్నా.. ప్రాణాలు మిన్న" అంటూ.. అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి ఎడ్ల అప్పయ్య, ఏ ఎస్సై వెంకట్ రెడ్డి, మండల ప్రింట్ ఆండ్ ఎలక్ట్రాన్ మీడియా వేలేకర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- జెడ్పి సీఈవో డి పురుషోత్తం
- మరిపెడ మున్సిపాలిటీలో చీరలు పంపిణీ



మరిపెడ,జనవరి 20,మేజర్ న్యూస్(సూర్య):మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జెడ్పి సీఈవో డి పురుషోత్తం అన్నారు.మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ లో మెప్మా ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ 14 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మరిపెడ కమిషనర్ రామడుగు విజయనాథ్ తో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు.ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో వీధివిక్రియదారులకు ప్రభుత్వం నుండి 1216 మంది మహిళలకు సుమారు కోటి 24 వేల రూపాయలు లోన్ ఇప్పించడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వ వారికి చేయూతను అందిస్తుందన్నారు.మహిళా సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేయకుండా ఉపయోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ విజయలక్ష్మి,సెమీమ్,పులి ఉమా,గంధసిరి ఉమా, రాజేశ్వరి,రజిత,పార్వతి, ఉమారాణి,లక్ష్మి,స్వరూప, సరిత,మమత,తోపాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

- మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి
- పెనుగొండ హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కేసముద్రం,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. కేసముద్రం మండలం పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, క్రమశిక్షణ అలవరచు కోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం లాంటి కార్యక్రమాలు ఎంత గానో ఉపయోగ పడతాయని అన్నారు. విద్యార్థులు ఇష్టంతో విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయాలను,తమ లక్ష్యాలను సాధించాలని ఎంఈఓ కాలేరు యాదగిరి సూచించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల శ్రేయోభిలాషులు కంకల కొమరయ్య, ఉపసర్పంచ్ నాగుల్ మీరా, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ షమీనా బేగం,పాఠశాల శ్రేయోభిలాషి నలమాస వీరస్వామి పాల్గొని పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్ కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, గురునాథరావు, హుస్సేన్, వెంకటగిరి, సత్యం, శ్రీనివాసరావు, భాస్కర్ , భీముడు, రవికుమార్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గద్దెలు కూల్చితే యుద్ధమే

- బీఆర్ఎస్ మండల యువ నాయకులు ఏరుకొండ సాయి



దంతాలపల్లి,జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ పార్టీ గద్దెలను టచ్ చేస్తే... యుద్ధమేనని బీఆర్ఎస్ పార్టీ మండల యువనాయకులు కుమ్మరికుంట్ల గ్రామ 7వ వార్డు మెంబెర్ ఏరుకొండ సాయి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాను సీఎంనన్న సంగతి కూడా మరిచిపోయి మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఖమ్మంలో జరిగిన సీపీఐ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ గద్దెలను కూల్చివేయాలని చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ దిమ్మలను ముట్టుకుంటే రేవంత్‌రెడ్డి సంగతి తేలుస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ 60 ఏళ్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో ప్రజలు గులాబీ జెండాతో ఉద్యమాలు చేస్తుంటే సమైక్య ఆంధ్ర పార్టీలో ఉన్న రేవంత్‌రెడ్డి తుపాకులతో బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలను ముట్టుకుంటే మానుకోట రాళ్లతో కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

- గ్రామ సర్పంచ్ పొన్నోటి బాలాజీ



దంతాలపల్లి, జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పొన్నోటి బాలాజీ ఆధ్వర్యంలో వన నర్సరీ పనులను మంగళవారం చేపట్టారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకన్న,వార్డు సభ్యులు, గ్రామ పంచాయితీ కార్యదర్శి వెంకన్న,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న,గ్రామ పంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ హరితాభివృద్ధి దిశగా తీసుకున్న మంచి కార్యక్రమానికి అందరి సహకారం అభినందనీయం అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్...అలైవ్

- రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలి
- హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పనిసరి
- చిన్నపిల్లలు,మద్యం సేవించి వాహనం నడపొద్దు
- అరైవ్ అలైవ్ విజయవంతంలో మీడియా పాత్ర కీలకం
- ఎస్సై పిల్లల రాజు




దంతాలపల్లి,జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య):దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డీజీపీ శివదర్ రెడ్డి నేతృత్వంలో జిల్లా ఎస్పీ ఆదేశానుసారం రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ అనే వినూత్న అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన పది రోజుల అవగాహన సదస్సుల్లో భాగంగా మొదటిరోజు గ్రామ సర్పంచ్,గ్రామస్థాయి అధికారులు, ప్రమాదానికి గురైనటువంటి కుటుంబాలతో కలిసి గ్రామాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు, రెండవ రోజు హెల్మెట్ ప్రాముఖ్యత గురించి, మూడవరోజు ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించి వాటిపై అవగాహన, నాలుగవ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్,ఐదవ రోజు స్పాట్ స్థలాల పై అవగాహన, ఆరో రోజు మీడియా మిత్రులతో సమావేశం, ఏడవ రోజు షాపింగ్ మాల్, వారాంతపు సంతలో అవగాహన, ఏడవ రోజు కొంత మంది దాతలతో హెల్మెట్ల పంపిణీ, ఎనిమిదవ రోజు ఇండస్ట్రియల్ క్రషర్,పత్తి మిల్లులో అవగాహన, 9వ రోజు ప్రార్థన మందిరాల్లో మత పెద్దలతో,పదవరోజు మెప్మా,ఐకెపి సిబ్బందితో అవగాహన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్య ఉద్దేశం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకుండా, మద్యం సేవించి వాహనాలను నడుపొద్దని ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాలుపంచుకొని విజయవంతం చేయాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం 50 శాతం రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని,అరైవ్ అలైవ్ కార్యక్రమ విజయవంతంలో మీడియా పాత్ర కీలకం అన్నారు. అరైవ్ అలైవ్ అనేది కేవలం ఒక నినాదంగా పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని ,ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుంది. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరు. అలాంటి దుస్థితి మరెక్కడా జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలి అని అన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం, అజాగ్రత్త వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం చలానాల నుంచి తప్పించుకోవడానికి కాదు, మీ ప్రాణాన్ని కాపాడే ఆయుధం అని ప్రతి వాహనదారుడు గ్రహించి తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆధారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని హెచ్చరించారు. సేఫ్టీ ముఖ్యం మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురు చూస్తున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు కారుపోతుల రాము గౌడ్, జుంకీలాల్, కాశయ్య, శ్రీనివాసచారి, బిక్షపతి, సురేందర్, వీరన్న,శ్రీనివాస్‌పోలీస్ సిబ్బంది జెన్నయ్య, వెంకటేశ్వర్లు, యాకయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మేఘన రాణి తండ్రిని ఓదార్చి అభయం ఇచ్చిన వెంకన్న నాయక్



గార్ల, 20 జనవరి సూర్య (మేజర్ న్యూస్) ఇటీవల అమెరికా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి యువతి పుల్లఖండం మేఘన రాణి తండ్రి నాగేశ్వర రావు తో పాటు మృతురాలు కుటుంబ సభ్యులను శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న నాయక్ స్వయంగా బాధితుని నివాసానికి చేరుకొని ఓదార్చారు. అనంతరం మండల కేంద్రం బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను వెంకన్న నాయక్ మంగళవారం సందర్శించారు. పదవ తరగతి చదువుతున్న సుమారు 46 మంది విద్యార్థినిలకు "ఆల్ ఇన్ ఒన్" పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా, ప్రణాళిక బద్ధంగా అభ్యసించాలని పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక ఫలితాలు సాధించాలని గార్ల గడ్డకు చెందిన గిరిజన బిడ్డ, ఉన్నత ఉద్యోగి శంషాబాద్ ఎయిర్ పోర్టు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న నాయక్ అన్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దబోయిన జోగయ్యతో కలిసి ప్రేరణ తరగతులు నిర్వహించి, ఆల్ ఇన్ ఒన్ పుస్తకాలను బాలికలకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి ఈరు నాయక్, గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ ఉపాధ్యాయులు భూక్య మేగ్య నాయక్, జాటోత్ సంపత్ నాయక్, భూక్య రమేష్ నాయక్, గుగులోత్ వీరు నాయక్, గంగావత్ హనుమంతు నాయక్, ఎల్లయ్య, పద్మ, వీరన్న, రాము, రాధిక, సరిత అలివేలు, రజని, హన్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

# కర్ల రాజేష్ లాక్ అప్ డెత్ కేసులో దోషులు పోలీసులే

- చట్టం సామాన్యులకే కాదు పోలీసులకు కూడా వర్తిస్తుంది.
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ



లింగాలఘణపురం జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) : చట్టాలను ధిక్కరించి ఇష్టానుసారంగా వ్యవహరించి ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనే అహంకారంతో ప్రవర్తించే పోలీసుల తీరు వలనే దళితులు, పేద వర్గాల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ఘటనపై పోలీసులు సాక్షాలను కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తుంటే ఎమ్మార్పీఎస్ న్యాయం కోసం పోరాటం చేస్తుంది. ఎలాంటి పిర్యాదు లేకుండానే అక్రమ నిర్బంధం చేసి చిత్రహింసలకు గురి చేయడం వలనే కర్ల రాజేష్ లాక్ అప్ డెత్ జరిగిందని, ఈ లాక్ అప్ డెత్ కేసులో దోషులు పోలీసులేనని, సాక్షాలను కనుమరుగు చేసే కుట్రలో భాగస్వాములైన హోంగార్డు నుండి ఎస్పి వరకు ఉన్న పోలీసులందరూ ఈకేసులో నిందితులేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. కోదాడ మాదిగ యువకుడు కర్ల రాజేష్ లాక్ అప్ డెత్ కు కారకులైన పోలీసులు, పోస్టుమార్టం రిపోర్టును తారుమారు చేసిన డాక్టర్లను, కేసులో బాధ్యతరహితంగా వ్యవహరించిన ముషీరాబాద్ తహశీల్దార్ అధికారులపై కటిన చర్యలు తీసుకోవాలని కోరుతూ లింగాలఘనపూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... కోదాడ లాక్ అప్ డేత్ దేశంలోనే అరుదైనదని, కేసుతో ఎలాంటి సంబంధం లేని అమాయకుడైన వ్యక్తిని రాజకీయ నాయకుల ప్రోత్బలంతో పోలీసులే చిత్రహింసలకు గురిచేసి చంపారని మండిపడ్డారు. రాజేష్ లాకప్ డెత్ పై ఎమ్మార్పీఎస్ ఉద్యమం నడిపడం వలనే పోలీసులు చేసిన తప్పులు బయట పడ్డాయని, సీఐ సస్పెన్షన్ అవ్వడం, ఎస్పీ ,కార్యాలయానికి అటాచ్ అవ్వడం, ఇద్దరిపై కాస్టోడియల్ డెత్ మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యాయని, అంతేకాదు ఈ కేసులో కోదాడ డిఎస్పి, సూర్యాపేట ఎస్పీ కూడా బాధ్యులేనని వారిని కూడా ఈకేసులో నిందితులుగా చేర్చి సిబిఐతో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పోలీస్ వ్యవస్థలో చట్టాన్ని గౌరవించి శాంతి భద్రతల కోసం ప్రజల రక్షణ కోసం త్యాగాలు చేస్తున్న , కష్టపడుతున్న పోలీసులను ఎమ్మార్పీఎస్ గౌరవిస్తుంది, కానీ చట్టాలను ధిక్కరించి ఇష్టానుసారంగా వ్యవహరించి ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని అహంకారంతో ప్రవర్తించే పోలీసులకు ఎమ్మార్పీఎస్ వ్యతిరేకంగా ఉంటుందనీ అన్నారు. దళితులను చంపడమే పోలీసులు అనుసరిస్తున్న ఫ్రెండ్లీ పోలీస్ విధానమా..? సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందనీ, లాకప్ డెత్ లు ఎక్కడ జరిగిన బలైపోయేది దళితులు పేదవర్గాల ప్రజలేననీ గుర్తుచేశారు. చట్టం సామాన్యులకే కాదు పోలీసులకు కూడా వర్తిస్తుందనీ, నేరం చేసిన పోలీసుల మీద కఠినంగా వ్యవహరించాలని అన్నారు. సిఎంఆరఫ్ చెక్ కాజేసే కుట్రలో కేసుతో సంబంధం లేని రాజేష్ ను ఏలాంటి పిర్యాదు అందకముందే నవంబర్ 4, 5, 6, 7 తేదీన చిలుకూరు పోలీస్ స్టేషన్ లో పోలీసులు అక్రమ కస్టడీలోకి తీసుకొని చిత్రహింసలు పెట్టిన తర్వాతనే 8న ఫిర్యాదు తీసుకోవడం, ఆరోజే ఎఫ్ ఐ ఆర్ చేయడం, తనను కేసులో ఎ 4 పెట్టడం జరిగిందని అన్నారు. ఎ 1, 2, 3 లను వదిలిపెట్టి కేస్తో సంబంధం లేని, నేరంలో భాగం కానీ రాజేష్ ను టార్గెట్ చేయడం వలనే మరణించారని అన్నారు. పోలీస్ స్టేషన్లో అవమానాలకు చిత్కారాలకు చిత్రహింసలకు గురయ్యేది మాదిగలు మరియు అణగారిన వర్గాల ప్రజలే కాబట్టి కర్ల రాజేష్ ఘటనలో న్యాయం కోసం మాత్రమే కాదు కర్ల రాజేష్ లాంటి సంఘటన మరే పోలీస్ స్టేషన్లో జరగకుండా ఉండడం కోసం, ప్రతి పోలీస్ స్టేషన్లో అణగారిన వర్గాలకు రక్షణ భద్రత గౌరవం కోసం జరుగుతుంది.. డీజీపీ, ముఖ్యమంత్రి, స్పందించాలని కర్ల రాజేష్ మరణానికి కారకులైన వారికి శిక్షలు పడేంత వరకు పోరాటం ఆపేది లేదనీ, చట్ట విరుద్ధంగా రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లో బందీగా మారిన పోలీసులకు గుణపాఠం చెప్పేలా దేశంలో లాకప్ డెత్ లకు పుల్స్టాప్ పడేలా పోరాటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు గువ్వల రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ, గండి కరుణాకర్ మాదిగ ,కుంటి నర్సయ్య, రాగల్ల అంజయ్య, లింగాల ప్రేమ్ కుమార్, ప్యాట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను చదువులో ఉత్సాహపరిచేలా బహుమతుల ప్రధానం అభినందనీయం

- ఎస్సై రమేష్ బాబు,ఎంఈఓ రాందాస్
- జికేఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ

నెల్లికుదురు జనవరి20 మేజర్ న్యూస్(సూర్య) పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిమొదటి మెట్టును విజయవంతంగా చేరడానికి,చదువులో



ఉత్సాహంగా సాగడానికి బహుమతులు ప్రధానం చేయడం ఎంతో అభినందనీయమని ఎస్సైచిర్ర రమేష్ బాబు,మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాందాసు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల ప్రాంగణంలో మండలంలోని రత్తిరాంతండాక చెందిన గుగులోతు కౌసల్య లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయస్థాయిలలో ఉత్తీర్ణత పొందిన పేద విద్యార్థులకుఎస్సై రమేష్ బాబు,ఎంఈఓ రాందాసు చేతుల మీదుగా నగదు బహుమతి తో పాటుగా ఫీల్డు అందజేస శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు గర్వంగాను, వచ్చే సంవత్సర విద్యార్థులకు ఈకార్యక్రమం ఆదర్శంగా ఉంటుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలోజి కే ఎల్ ఫౌండేషన్ డైరెక్టర్ భూక్య రాజేష్ సంధ్య, ప్రతినిధులు చెడుపాకయాకన్న,రమేష్, స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సిఆర్పిలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు బహుమతి



ఇనుగుర్తి, జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్,1993-94 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థి అయిన బొబ్బిలి మహేందర్ రెడ్డి గత 14 సంవత్సరాల నుండి ఇనుగుర్తిలో వివిధ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ వంటి పుస్తకాలతోపాటు పరీక్ష సామాగ్రిని అందజేస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి శాలువాతో సన్మానం చేసి 516/- రూపాయల నగదును అందజేశారు. అదేవిధంగా ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి 316/-రూపాయల నగదును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జంగ రూపారాణి, అనుమాండ్ల యాకుబ్ రెడ్డి, ఉపాధ్యాయులు అమ్మా యాకయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సూర్య క్యాలెండరు ఆవిష్కరణ

- వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి
- డా. రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జనవరి 20,సూర్య ( మేజర్ న్యూస్) నర్సంపేట పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయం లో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా రాణా ప్రతాప్ రెడ్డి తో 2026 నూతన క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తూ ఉంటారు. ప్రభుత్వంనికి ప్రజలకు వారధి ఉంటారని తెలిపారు. సూర్య నేటి దినపత్రిక ప్రజల పక్షణ ఉండే పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు సందీప్, మరియు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో విద్యను కొనసాగించాలి




కేసముద్రం,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఆలోచనల శక్తి, హృదయపూర్వక శుభ్రపరిచే పద్ధతి కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ అజీజ్ బెగ్ అధ్యక్షతన నిర్వహించా రు. ఈ సందర్భంగా మోటివేషనల్ స్పీకర్ యాదగిరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సంకల్పబలం,ఆలోచనల శక్తి ,సమయపాలన తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. సంకల్పం ఆధారంగా చుట్టూ ఉన్న పరిస్థితులు సవరించబడ తాయని, పరీక్షల సమయంలో సమయ పాలన పాటించాలని, ఒత్తిడిని అధిగమించడం పై వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రంలో సమగ్ర విద్యా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో నూతనంగా దృశ్య శ్రవణ పరికరాలు సమకూర్చబడ్డాయనీ, ఐడిపి ,ఐఎఫ్పి, ప్యానల్స్ ఆధారంగా విద్య బోధించబడుతుందనీ, పోటీ పరీక్షలకు సన్నద్ధం జరుగుతున్నదనీ,ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రంలోని విద్యా సౌకర్యాలను వినియో గించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎం అజీజ్ బేగ్ సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం లో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ గుండమల్ల మధు చంద్ర ప్రకాష్, సంతోష్ కుమార్, రామచందర్ ,సాంబరాజు, కేసరి మధు, అనంతుల బాలకృష్ణ ,కృష్ణ ప్రసాద్, రమేష్ బాబు ,వీరన్న, సురేష్ అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

## - అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





ఆత్మకూరు జనవరి 20 , మేజర్ న్యూస్ (సూర్య):మంగళవారం ఆత్మకూరు మండల అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం నందు జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జాతర విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జాతరలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయడం,దేవాలయ జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు మరియు అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటం,నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు ,తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు,108 వాహనం అదుబాటులో ఉంచుట,24 ఐ7 వైద్యులు అందుబాటులో ఉండాలని, శానిటేషన్, జాతరకు వచ్చే అన్ని లింకు రోడ్ల మరమ్మతు, ఆ రోడ్లకు సైన్ బోర్డులు సూచిక బోర్డులు తదితర అంశాలపై చర్చించారు.కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె .నారాయణ, జాతర ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ఏసిపి సతీష్ బాబు ,మండల తహసిల్దారు ఎన్. జగన్ మోహన్ రెడ్డి ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం, శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ డి ఈ యుగంధర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు మధు, ప్రశాంత్, జిల్లా డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ , మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె .స్పందన ,ఆత్మకూరు సిఐ ఆర్ .సంతోష్ ,ఎలక్ట్రిసిటీ పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, ఎక్సైజ్ అధికారుల తోపాటు ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, సర్పంచులు అక్కంపేట ముద్దం సాంబయ్య, అగ్ర ంపహాడ్ గంగుల మహేందర్, కటాక్షపురం ఎండి షబానా అబ్దుల్ గపూర్, ఉప సర్పంచులు మాదాసి మానస ఏలియా ,మాజీ సర్పంచులు , కాంగ్రెస్ మండల సమన్వయ సభ్యులు ఎనక తల రవీందర్ ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోరిగం స్వామి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ సభ్యులు రేవూరి రణధీర్ రెడ్డి, రేవూరి జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు , కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి అలువాల రవి మాజీ జెడ్పిటిసి అంబటి రాజస్వామి ,వివిధ గ్రామాల వార్డు సభ్యులు మరియు జాతర కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ పిఏసిఎస్ డైరెక్టర్లు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దం కృష్ణంరాజు, మాదాసి ఏలియా( బాబు) సమ్మక్క సారలమ్మ గద్దెల పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లబోయిన అయిలమ్మ పార్థివదేహానికి నివాళులు

దేవరుప్పుల జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నూతన వార్డు సభ్యులు ఎల్లబోయిన గిరి యాదవ్ నానమ్మ ఎల్లబోయిన అయిలమ్మ (105) వయసు పైబడి పరమదించగా మంగళవారం వారి పార్థివదేహాన్ని బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, గిరి యాదవ్ స్నేహితులు వేరువేరుగా సందర్శించి అయిలమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళు లర్పించి పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు..బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం బీఆరచవతీతీచస్ సీనియర్ మండల నాయకులు ఏల సుందర్ గ్రామ సర్పంచ్ చింత రవి మరాఠీ మల్లేష్ శీల తిరుమలేశ్ వార్డు సభ్యులు మరాఠీ కొండయ్య చింత లక్ష్మయ్య శ్రీను గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మహేష్ పార్టీ సీనియర్ నాయకులు బిళ్ళ యాదవరెడ్డి మరాఠీ క్రిష్ణ ఈదునూరి శేఖర్ రెడ్డి మొలుగూరి సోమనర్సయ్య మహమ్మద్ పాషా హైమద్ చింత పరుషరాములు కంచర్ల నర్సింహులు కెమిడి సోమయ్య చింత యాదగిరి యువజన నాయకులు గుండె రమేష్ ఎల్లబోయిన మహేష్ గాదరి శ్రీకాంత్ రెడ్డిరాజుల చింత శేఖర్ ఉపేందర్ యాకస్వామి నరేందర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు..గ్రామ ఉపసర్పంచ్ పులిపంపుల భాస్కర్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య వార్డు సభ్యులు లింగాల హరీష్ ఎల్లబోయిన నాగేష్ చింత అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుల పరుశరాములు దుద్దుల సత్తయ్య ఓడపెల్లి రవీందర్ మాజీ సర్పంచి చింత సోమయ్య చింత చంద్రయ్య మారేపల్లి మురళి చింత ఎల్లయ్య పులిపంపుల సురేష్ నారెడ్డి నర్సిరెడ్డి చింత యాదగిరి మరాఠీ సత్తయ్య చింత కుమార్ మహమ్మద్ షబ్బీర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చింత నిఖిల్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ యువజన నాయకులు చింత వెంకన్న చింత ఉపేందర్ చింత ఉమేష్ పానుగంటి అఖిల్ రామిండ్ల వినయ్ తదితరులు. గిరి యాదవ్ స్నేహితులు..జర్నలిస్ట్ గ్రామీణ వైద్యుడు సుధాకర్ మర్రిపెల్లి వెంకటేశ్వర్లు నడిదే ఉపేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కలకుంట్ల సతీష్ శేఖర్ శ్రీను గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## - ఎమ్మెల్యే మురళి నాయక్





కేసముద్రం,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం అమీనాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధి సాధించేందుకు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, సీనియర్ నాయకులు నీలం దుర్గేష్,బండారు వెంకన్న, బండారు దయాకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ జి.వివేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తి వీరస్వామి తో పాటు కలవురు అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గంట్లకుంటలో విద్యుత్ శాఖ - ప్రజా బాట

## - ప్రతి ఒక్కరూ మీటర్ ద్వారా మాత్రమే విద్యుత్ వినియోగించాలి
## - వ్యవసాయ బోర్లకు మీ సేవ ద్వారా డిడి కట్టి రెగ్యులర్ చేసుకోవాలి
## - పెద్దవంగర ఏఈ రమేష్ బాబు



పెద్దవంగర: జనవరి 20 :(సూర్య న్యూస్): పెదవంగర మండలం గంట్లకుంట గ్రామ సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి అధ్యక్షతన విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు, లైన్ ఇన్స్పెక్టర్ మంగళపల్లి వెంకటయ్య ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాలని, 200 యూనిట్ల విద్యుత్ గృహజ్యోతి పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో లబ్ధి ఉన్నదని , వ్యవసాయ బోర్లకు అందిస్తున్న సబ్సిడీ గురించి తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ మీటర్ ద్వారా మాత్రమే విద్యుత్ వినియోగించుకోవాలని మరియు వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవడం వలన ట్రాన్స్ఫార్మర్లకు అదనపు భారం పడకుండా ట్రాన్స్ఫార్మర్ కాలిపోకుండా ఉంటుందని సూచించడం జరిగింది. రైతు తమ బోరు మోటార్ల స్టార్టర్ బాక్సును ప్లాస్టిక్ ది మాత్రమే వాడాలని మరియు సర్వీస్ వైరు ఏమాత్రం జాయింట్ లేకుండా ఉండాలని తద్వారా కొన్ని ప్రమాదాలను నివారించవచ్చని సూచించడం జరిగింది. రైతులు శాంక్షన్ లేకుండా నడుస్తున్న తమ వ్యవసాయ బోర్లను మీ సేవ ద్వారా డిడి కట్టి రెగ్యులర్ చేసుకోవాలని కోరారు.రైతులు తమ దృష్టికి వచ్చిన లూజు లైన్లు, డామేజ్ పోల్స్, ఓవర్ లోడ్ ట్రాన్స్ఫార్మర్లు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, గ్రామ కార్యదర్శి,శ్రీనివాస్,ఉప సర్పంచ్ చింతల వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ముక్తర్ పాషా, విద్యుత్ అధికారులు, వార్డు సభ్యులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకం

## - కొడకండ్ల,సర్పంచ్ దూలం మమత- సతీష్ గౌడ్



కొడకండ్ల,జనవరి20మేజర్ న్యూస్ (సూర్య) సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకమని దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు.మంగళవారంఉదయం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.కొడకండ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గ్రామంలో పెద్దల సహకారంతో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాల ప్రజల శ్రేయస్సు,జాతీయ వాదం, ప్రజా సంక్షేమమే పరమావధిగా సూర్య పత్రిక కొనసాగడం అభినందనీయమన్నారు.జరుగుతున్న వాస్తవాలను యధావిధిగా ప్రజలకు అందించి, ఆలోచింపజేసేలా చైతన్య పరుస్తూ,ఉన్నది ఉన్నట్లు వార్తలను అందజేస్తూ మన్ననలను పొందుతుందని అన్నారు.ప్రాచీన కాలంలో సమాచార మార్పిడి వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికుల వల్ల జరిగేదని, ప్రచురణ అందుబాటులోకి వచ్చిన తర్వాత పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు.ఆ తర్వాత రేడియో,టీవీ,అంతర్జాల మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినా ఇప్పటికీ పత్రికల పై మక్కువ తగ్గలేదన్నారు.ప్రజలు,ప్రభుత్వానికి వారధిగా మీడియా చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా సూర్య పత్రిక నిలుస్తుందని తెలిపారు.పత్రిక ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రంగాపురం సర్పంచ్ దుబ్బాక సబిత, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్మేట శేఖర్, కాంగ్రెస్ నాయకులురవీందర్, యాకన్న,చంద్రయ్యా సూర్య దిన పత్రిక రిపోర్టర్ వీరదాసు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరిక

## - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే



కేసముద్రం,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు దన్నసరి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన దరావత్ శోభన్, గోపాల శ్రీనివాస్ రెడ్డి ,శీలం మునేష్ గౌడ్,తండా సదానందం, కొండా పరమేశ్వర్,చీనూరు రవి,ఉబ్బవల్లి కృష్ణ, సతీష్, గుగులోత్ శరత్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆరచవతీతీచస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకే ఇసుక కూపన్లు ఇవ్వాలి



శాయంపేట, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎన్నిక చేసిందని, లబ్ధి పొందిన నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు ఇసుకను కొనలేక ఇంటి నిర్మాణంలోఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ద్వారా మంజూరైన లబ్ధిదారులకు ఇసుక కూపన్లు ఇప్పించి నిర్మాణంలో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వ అధికారులు చూడాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాయంపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నాయని మండల కేంద్రంలో నిర్మాణము వివిధ దశల్లో పనులు కొనసాగుతున్నాయని గత రెండు నెలల నుండి ఇసుక రవాణా కూపన్లు లేకలబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంటి పనులు చేసే క్రమంలో ఇతరుల ద్వారా ఇసుక తెచ్చుకోవాలనుకున్న రెవిన్యూ ,పోలీసు వారి అనుమతులు లేక నానా తంటాలు పడుతున్నారని తెలిపారు. ఎవరైనా సాహసం చేస్తే ఇసుక తెప్పించుకోని క్రమంలో పోలీసు వారు సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను మండల ప్రజా పరిషత్ అధికారి దృష్టికి తీసుకుపోయామని,వెంటనే లబ్ధిదారులకు కూపన్లు అందించి లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి అధికారులు తమవంతు కృషి చేయాలని కోరారు.

# హసన్‌పర్తిలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు





హసన్ పర్తి, జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య). విశ్వ మాత, జగత్ జనని, ఆది పరాశక్తి, ఆర్య వైశ్యుల కుల దైవం, సాక్షాత్తు పార్వతి దేవి అవతారం అయిన వాసవి మాత మహిమాన్వితమైన దేవతయని, భక్తితో కొలిస్తే కోరికలన్నీ తీరుతాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్ లో అధ్యక్షుడు నాగమల్ల మాధవశంకర్ అధ్యక్షతన "వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం " మహిళల కుంకుమ పూజలు పురోహితులు దహగం రమేశ్ శర్మ అధ్వర్యంలో నిర్వహించగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. గోదావరి నది తీరంలో పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండలో వెలసిన వాసవి మాత పేరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలనేట వాసవి పెనుగొండగా మార్చడం,అమ్మ వారి జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పూజల్లో జిల్లా ఆర్య వైశ్య మహిళా విభాగ్ ఉపాధ్యక్షురాలు చకిలం సులోచన, మాధవి,రాధ,కవిత, పల్లవి,విజయ, అమరావతి,పద్మ, మనోజ, అనిత, వనిత, వనమాల, శోభ, క్లబ్ కార్యదర్శి చిదర పురవర్ధన్, మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, భీష్మనాధం, నాగేందర్, భాస్కర్,సుధీర్, లక్ష్మణ్, సతీష్, వెంకటేశ్వర్లు, భానుప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈఓ



పెద్దవంగర: జనవరి 20: (సూర్య న్యూస్ ): పెద్ద వంగర మండలంలోని ఎంపీపీ ఎస్ విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను మండల విద్యాశాఖాధికారి బుధవారం శ్రీనివాస్ పరిశీలించారు. పెద్దవంగర మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు వద్దేకొత్తపల్లి ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్ పాఠశాలలు)ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని సౌకర్యాలను మరియు విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీలో భాగంగా, మూడవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తెలుగు, గణితం మరియు ఆంగ్ల భాషల్లో ఉన్న పట్టును పరీక్షించారు. అక్షర గుర్తింపు, ధారళంగా చదవడం మరియు ప్రాథమిక గణిత ప్రక్రియలపై విద్యార్థుల ప్రదర్శన పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎం.ఇ.ఓ మాట్లాడుతూ:"ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయిలోనే కనీస అభ్యాసన సామర్థ్యాలను సాధించాలని, ఎఫ్.ఎల్.స్ లక్ష్యాలను చేరు కోవడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారిని ఉన్నత ప్రమాణాలకు చేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం కవిరాజు, అంబ భవాని, ప్రదీప్, అనూష సిఆర్పీలు వేముల సంతోష్, రంగన్న, నిరంజన్ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ సీట్ల భర్తీకి ప్రవేశ ప్రకటన విడుదల




కమలాపూర్ జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ 2026 – 2027 విద్యా సంవత్సరానికి సంబంధించి అరవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రకటన విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ డా,, అనిత ఒక ప్రకటనలో తెలిపారు. అరవ తరగతిలో 100 సీట్లు,ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీ సీట్లను కూడా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షలకు సంబంధించి జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. దరఖాస్తు రుసుము ఓసి అభ్యర్థులకు 200 రూపాయలు, బిసి, ఎస్సీ, ఎస్టి, ఈడబ్ల్యూ, పిడబ్ల్యూడి అభ్యర్థులకు 125 రూపాయలు గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 10 వ తేదీన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థిని,విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం



దేవరుప్పుల జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఆర్య వైశ్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి హోమాలు, అభిషేకాలు, పూజలు కుంకుమ పూజ లలిత సహస్ర నామావళి చేశారు. ఆర్యవైశ్య నామ గోత్రములపై అర్చనలు జరిపించారు. తదుపరి తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇరుకుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ కోశాధికారి యామ సంతోష్ సంఘ నాయకులు బుక్క రామయ్య నరసయ్య బుక్క సత్యనారాయణ శ్రీరంగం నరసయ్య సందీప్ మల్లికార్జున్ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి బ్రహ్మరథం పట్టారు.

# పీఎం శ్రీ జెడ్పిటిసి పాఠశాలలో మాక్ పార్లమెంట్




తరిగొప్పుల జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ పార్లమెంట్ వ్యవస్థ రాజ్యాంగం పైన అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పాలెపు విజయ ,తో పాటు ఉపాధ్యాయ బృందం అన్నారు తరిగొప్పుల మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పిఎసచవతీతీచస్ పాఠశాలలో సోమవారం రోజున ఉపాధ్యాయులు విద్యార్థుల చేత మాక్ పార్లమెంటు కార్యక్రమాన్ని నిర్వహించారు లోక్ సభ రాజ్యసభలుగా రెండు బృందాలుగా ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు ఎంపీలు ఇలా పలువురు విద్యార్థులకు ఉపాధ్యాయులు శిక్షణ అందించారు స్పీకర్ గా ఆవుల కావేరి ప్రధానమంత్రిగా సుంకరి అర్జున్ ఆర్థిక శాఖ మంత్రిగా కర్ణ కంటి సహస్ర ప్రతిపక్ష నాయకులుగా రంజిత్ కుమార్ మరియు




ఇరుమల్ల ప్రవీణ్ మంత్రులుగా ప్రతిపక్ష నాయకులుగా ఎంపీలుగా వ్యవహరించారు దీనితో పాటుగా పార్లమెంటులో జరిగే ప్రశ్నోత్తర కార్యక్రమ ప్రసంగం తో పాటు ప్రధాని ప్రసంగం ఆర్థిక మంత్రి నివేదిక పలు అంశాల గూర్చి మిగతా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో మాకు పోలింగ్ కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుమారస్వామి యూసఫ్ జోసఫ్ బేబీ పద్మ అమర్నాథ్ కవిత సుమలత రవి సంధ్య నరేందర్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి నాలుగు లక్షల రెండు వేల ఆదాయం

## - ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి





గూడూరు జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ లో మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, బి కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా రూ3,41,300/-, దీనికిగాను జీఎస్టీ రూపంలో రూ 61,434/- మొత్తంగా రూ 4,02,734/- ప్రభుత్వానికి రాబడి రావడం జరిగిందని ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావు పెట్, ఇనుగుర్తి, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన సుమారు 80 మంది వ్యక్తులు పాల్గొని బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు ,ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఎస్ రాజేశ్వరి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎంను ఆదరించి, గెలిపించండి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 20మేజర్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆదరించి , గెలిపించాలని, అందుకోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య పిలుపునిచ్చారు.మంగళవారం పార్టీ జిల్లా కమిటీ సమావేశం, స్థానిక సిపిఎం కార్యాలయంలో శెట్టి, వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎజెండా మీదకు రావాలన్నా అవి పరిష్కారం జరగాలంటే సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తేనే సాధ్యమవుతుందని అన్నారు.ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని,ప్రధానంగా కోతులు, కుక్కల సమస్యలు, వీధి దీపాలు, సైడ్ డ్రైనేజీ ,రోడ్లు రైల్వే ప్లాట్ఫారం తో పాటు మంచినీరు, మురికి కాలువలు తదితర పట్టణ సమస్యలపై నిర్విరామమైన పోరాటాలు చేసిన పార్టీ సిపిఎం అని తెలిపారు.దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పేదల సమస్యలను పట్టించుకోకుండా కేవలం కార్పొరేట్ల కోసమే పనిచేస్తుందని అన్నారు.పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం కోసం కుట్రలు పన్నుతుందని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ బిల్లు పెంచి విద్యుత్తును మొత్తం కార్పొరేట్ల పరం చేస్తుందని విమర్శించారు. కార్మికులను కట్టు బానిసలు చేయడం కోసం కార్మిక చట్టాల స్థానంలో కోడ్లను తీసుకుని వచ్చిందని దానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న పెద్ద ఎత్తున ప్రజలు సమ్మెకు పిలుపునిచ్చారని అన్నారు.పేద మధ్యతరగతి వర్గం ధరల పెరుగుదలతో అనేక రకాల ఇబ్బందులకు గురవుతుందని, దాన్ని పట్టించుకునే స్థితిలో మోడీ ప్రభుత్వం లేదని విమర్శించారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 100 వాగ్దానాలు చేసిందని వాటి అమలు చేయడంలో వెనుకబడిందని తక్షణం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలో వెనుకబడ్డ మహబూబాబాద్ ను అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక శ్రద్ధను పెట్టాలని ప్రధానంగా రైల్వే ఫ్యాక్టరీని ఏర్పాటుకు కృషి చేయాలని సాగునీరు తాగునీరు అందివ్వాలని ,రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులనే ప్రజలు గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, కందులూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, సీతారాం నాయక్, అలువల సత్యవతి, మారుతినేని పాపారావు, గునిగంటి మోహన్, బొల్లం అశోక్, మధుసూదన్, గుడిశాల వెంకన్న, నక్క సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబానికి మిత్రుల చేయూత



నెల్లికుదురు జనవరి 20 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టుమద్దెల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు.మంగళవారంతోటి మిత్రుడినికోల్పోయిన మండల జర్నలిస్టులుమృతుడిచిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబానికి తమ వంతు సహకారం అందించాలంటూ 20 వేల రూపాయలు జమచేసిమృతుడి కుమారుడు జీవన్‌కి అందజేసి ఆర్థికంగా చేయూత అందించారు. శ్రీనివాస్‌తో ఉన్నఅనుబంధాన్నిగుర్తు చేసుకుని చింతించారు. పరామర్శించిన వారిలో మండల జర్నలిస్టులు బొడ్డు అశోక్,పంజాల వాసుదేవ గౌడ్, మల్యాల నరసయ్య,బొలగాని యాకయ్య గౌడ్, గొల్లపల్లి విజయ్ బాబు,మద్ది వెంకటేశ్వర్లు,హెచ్చు మహేందర్,బైరు శ్రీనివాస్, మస్కపురి కుమార్, పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్,మస్కపురి సుధాకర్, పోరండ్ల లక్ష్మయ్య, సింగరంనాగేంద్రప్రసాద్, సిరబోయిన జగన్ యాదవ్,చెదలయకాంతం, గుగులోతు నగేష్,పెరుమాడ్ల రమేష్,జిలకర శ్రీధర్ తదితరులు ఉన్నారు.తమతో పనిచేసిన తోటి జర్నలిస్టుమద్దెల శ్రీనివాస్ మరణిస్తేతోటి మిత్రులు మానవతా హృదయంతో స్పందించి వారికి ఆర్థికంగా సహకారాన్ని అందించడాన్ని టియుడబ్ల్యూజె(ఐజేయు)జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మండలజర్నలిస్టులను అభినందించారు.

# హమాలీ కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా
- ఆల్ హమాలి కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న




మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 20మేజర్ న్యూస్): హమాలీ కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించినట్లుగా హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని గత వారం రోజుల నుండి హమాలి కార్మికుల అడ్డాల మిల్లుల, బజారి హమాలి, పత్తి మిల్లు హమాలి, మిర్చి హమాలి,కోల్డ్ హమాలి వద్ద వ్యవసాయ మార్కెట్ కూలీల వద్ద సంతకాల సేకరణ చేసి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏడు లక్షల మంది వివిధ సంస్థలలో పనిచేస్తున్న హమాలీలు ఉన్నారని,వ్యవసాయ మార్కెట్ హమాలీలు చాట చేయడం రైస్ దాల్ మిల్లు బజారు ముఠా గ్రామీణ హమాలీలు సివిల్ సప్లై జిసిసి స్టేట్ వేర్ కార్పొరేషన్ సంస్థలలో హమాలీలుగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలంలో హమాలీలకి కాలనీలు ఏర్పాటు చేయాలని ఇండ్లు ,ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీ ఏర్పాటు చేయాలని,గత ప్రభుత్వాన్ని ఇప్పుడున్న ప్రభుత్వం గానీ హమాలీలకి భవనిర్మాణ కార్మికుల వల్లే హమాలీలకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,పిఎఫ్, ఈఎసచవతీతీచ సౌకర్యం కల్పించాలని, పెన్షన్, పిల్లల స్కాలర్షిప్, ప్రమాద బీమా తదితర పథకాలు అమలు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఎన్నికల ముందు ప్రకటించిన వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని అసంఘటితరంగా రంగాలలో పనిచేస్తున్న హమాలీలకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఇంటీరియల్ నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇల్లు కట్టించి ఇవ్వాలని, గోదాముల వద్ద పని ప్రాంతాలలో మంచినీరు,విశ్రాంతి గదులు,సైకిల్ షెడ్లు, మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని కోరారు. హమాలీలు పనిచేస్తూ, ప్రమాదంలో మరణించిన కార్మికులకి 25 లక్షల నష్టపరిహారివ్వాలని, అనేక సంవత్సరాలుగా పోరాటం జరుగుత ఉన్నది ఇప్పటికైనా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనియెడల రాబోయే కాలంలో రాష్ట్రంలో ఉన్నటువంటి కార్మికులందరి సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ చందా రాజేశ్వర అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకన్న, హేమ,మహేందర్,రవి, లక్ష్మణ్, నవీన్,సేవియా,ఐలయ్య,బాలు,సారయ్య, బిచ్చ, బి.వెంకటనారాయణ,సాగర్,గణేష్, రాజు,శ్రీరామ్, బిచ్చు,నరేష్, వినోద్, శ్రీనివాస్, లాలు, చందు, లింగ,రాజేష్, సారయ్య, వెంకటయ్య, రాజు,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ గా తక్కలపల్లి రవీందర్ రావు



నల్లబెల్లి ,జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు, నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ తక్కలపల్లి రవీందర్ రావు ను మంగళవారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నియామకం పట్ల నల్లబెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ రవీందర్ రావు అనుభవం, నాయకత్వ పటిమతో నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ మరింత పుంజుకుంటుందన్నారు. నియోజకవర్గ స్థాయి కోఆర్డినేటర్గా ఆయన నియామకం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ యంత్రాంగం మరింత చురుగ్గా పనిచేస్తుందని తెలిపారు. కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రవీందర్ రావుకి శుభాకాంక్షలు తెలిపారు.

## గొల్లకురుమల హక్కులకై సంఘటితంగా ఉద్యమాలకు సిద్ధం కావాలి

- గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా 2026 సంవత్సర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ
- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, జనవరి20మేజర్ న్యూస్: గొల్ల కురుమల హక్కుల సాధనకు గొల్ల కురుమలు ఎంతో వారికంత అనే నినాదంతో గొల్ల కురుమలందరూ సంఘటితంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య, జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద సంఘం టౌన్ అధ్యక్షులు గంద్రకోటి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ లు సంఘం జిల్లా కమిటీ సభ్యులతో కలిసి సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్లలు వేరు కురుమలు వేరు అని చూపించి గద్దెనేక్కిన పార్టీల నాయకులు విడదీసి పాలించు అనే నినాదంతో మనల్ని విడగొట్టి మన ఓట్లతో గద్దెనెక్కి మనల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గొల్ల కురుమలందరూ ఏకమై సంఘటితంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గొల్ల కురుమ అభ్యర్థులు ఎక్కడ నిల్చున్నా వారిని గెలిపించుకోవడంలో ముందుండాలని అన్నారు. అంతేకాకుండా గొర్ల కాపరుల సమస్యలు వారి హక్కుల సాధనకు కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యకయ్య, పర్షబోయిన మహేష్, టౌన్ నాయకులు అమడగని రఘు,ఎడ్ల శ్రీను,కసిరబోయిన శ్రీను, కుండే అశోక్,రేఖ నవీన్,దామోదర్, బట్టు శేకర్,కొత్తపెల్లి అశోక్,వెంకట్ యాదవ్, రాజు యాదవ్, దండే గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా జనసేన కార్యకర్తల సమావేశం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 20 మేజర్ న్యూస్): వరంగల్ జిల్లా మున్సిపల్ కో ఆర్డినేటర్ దామోదర్ రెడ్డి గారి రాకతో మున్సిపల్ ఎన్నికల సమావేశం నిర్వహించడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా మున్సిపల్ కో ఆర్డినేటర్ దామోదర్ రెడ్డి ,యువజన విభాగం అడ్ హాక్ కమిటీ సభ్యులు ఆంజనేయులు గౌడ్ గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు మహమ్మద్ గౌస్ గారు జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు నామాల సిద్ధులు గౌడ్,రమేష్ రెడ్డి,రాజ్ కుమార్, కిరణ్ మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది

## రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్






నల్లబెల్లి, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య : మూడు చెక్కలపల్లి గ్రామం బర్లమంద నుండి ఊరు ముందు రోడ్డు వయా లైన్ తండా టేకుల మేడం పోయే దారి కి గ్రామపంచాయతీ నిధుల నుండి మట్టి రోడ్డు పైపులు వేసి రోడ్డు పనులను సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వరూప నెహ్రూజి, వార్డు మెంబర్లు రమేష్ , రవీందర్, నరసింహ, ప్రేమ్ కుమార్ ,లక్ష్మణ్ యాకూబ్ ,శ్రీను, మాజీ సర్పంచులు మాజీ ఉప సర్పంచులు గ్రామ నాయకులు శివా రెడ్డి, భక్ష బోడా, సురేష్, హుస్సేన్ ,భోజ్య రమేష్ ,చంద్రు ,హచ్చు, నవీన్, ప్రవీణ్, భాన్సిలాల్ ,నరీ యాకూబ్ ,గ్రామ పెద్దలు ,గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నేటి మార్కండేయ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

- చైర్మన్ సూర్య ప్రకాష్



శాయంపేట, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సహిత శివ మార్కండేయ స్వామి దేవాలయంలో నేడు జరిగే శ్రీ శివ మార్కండేయ జయంతిని విజయవంతం చేయాలని దేవాలయ చైర్మన్ బాసని సూర్యప్రకాష్ కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం మాట్లాడుతూ పద్మశాలి కుల దైవమైన మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవమును మండల కేంద్రంలోని పద్మశాలి కులస్తుల తో పాటు, వివిధ గ్రామాల పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. స్వామి వారి కార్యక్రమాలు అర్చకులు చెట్లు మార్త రాజకుమార్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు శివ మార్కండేయ స్వామివార్లకు పంచామృత అభిషేకము మరియు మార్కండేయ స్వామి వైభవ వ్రతము, మార్కండేయ స్వామి గాయత్రి హోమం, అనంతరం స్వామివారి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. భగవత్ బాంధవులు,పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.



# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

- హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలి
- కేసముద్రం ఎస్సై కే.క్రాంతికిరణ్
- అలైవ్,అరైవ్ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు అవగాహన






కేసముద్రం,జనవరి 20 , మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డు ప్రమాదాల నివారణే తమ లక్ష్యం అని, ప్రమాదాల నివారణకు హెల్మెట్,సీట్ బెల్ట్ విధిగా ధరించాలని కేసముద్రం ఎస్సై కే.క్రాంతి కిరణ్ అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు, కేసముద్రం ఎస్సై కే. క్రాంతికిరణ్ ఆధ్వర్యం లో మంగళ వారం సాయంత్రం పూలే సెంటర్ లో అలైవ్, అరైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అలైవ్ అరైవ్ కార్యక్రమంపై కేసముద్రం పోలీసులు రూపొందించిన ఆటో స్టిక్కర్లను ఎస్సై కే. క్రాంతికిరణ్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించా రు.అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని,పరిమితికి మించి వేగంతో వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే అలైవ్ అరైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్తా జర్నలిస్టు ఎసళ్ల సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం

- శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ చైర్మన్ సమ్మయ్య
- మృతుల కుటుంబాలకు బియ్యం అందచేత





నెల్లికుదురుజనవరి 20 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ చైర్మన్ ఓర్సు సమ్మయ్య తెలిపారు.మంగళవారం మండలంలోని శ్రీరామగిరి రాజుల కొత్తపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందినమద్దెల శ్రీనివాస్,బొల్లంపల్లి లచ్చయ్య మృతి చెందడంతో వారి కుటుంబాలనుస్థానిక సర్పంచులుమాదరి ప్రశాంత్,కొండ జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ తో కలిసినైనాల శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ సభ్యులు మృతుల కుటుంబాలకు బియ్యం అందించారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం గొప్ప విషయమని,పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నందుకు శ్రీవెంకటేశ్వర ట్రస్ట్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఏర్పుల ఐలేష్,ఏర్పుల సరేష్,ఉప సర్పంచ్ దేగల గణేష్, బీఆర్ఎస్ వార్డు సభ్యులు దేగలరమేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులుసిహెచ్ మధుకర్, బొల్లంపల్లి యాకయ్య, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్లుమద్దెల సమ్మయ్య, మండల పార్టీ నాయకులు నితిన్, వివేక్, శ్రీకాంత్,మధు,కాంగ్రెస్ పార్టీ నాయకులుదర్గయ్య,యాకయ్య,గొల్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించిన సిఐ జాటోత్ వసంత కుమార్





గూడూరు జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని తీగల వేణి గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు మచ్చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తార్య తండాకు చెందిన సిఐ జాటోత్ వసంత్ కుమార్ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల కొరకు ఒక్కో విద్యార్థికి 7 నోట్ బుక్ ల చొప్పున 23 మంది విద్యార్థులకు నోట్ బుక్ ల నందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విని పట్టుదలగా చదివి మంచి మార్కులు సాధించాలని చదువుతోపాటు సంస్కారం పెద్దలను గౌరవించే లక్షణాలను పెంపొందించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తీగల వేణి సర్పంచ్ ధరావత్ రాజు నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఏ ఫారుక్ ఉపాధ్యాయులు ధర్మానాయక్,పురుషోత్తం గౌడ్, సాంబయ్య,నాగరత్న, ఎండి రఫీ, మహేందర్, రవి,రాంప్రసాద్, రాణి పిడి సరస్వతి పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపడమే రోడ్డు ప్రమాదాలకు మూల కారణం

- ఎస్సై సిహెచ్ రమేష్ బాబు
- అరైవ్ అలైవ్ కార్యక్రమంతో అవగాహన కల్పించిన పోలీసులు




నెల్లికుదురు జనవరి 20 మేజర్ న్యూస్( సూర్య) దేశంలో మద్యం సేవించి వాహనాలు నడపడమే ప్రమాదాలకు ప్రథమ కారణమని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రమేష్ బాబు వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వకూడదని అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసే సమయంలో రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ ఎదురు చూస్తారని ఒక ఆలోచనతో జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసుల బృందం రవీందర్, ఆటోయూనియన్ సభ్యులు, వాహనదారులు తదితరులు ఉన్నారు.

## యాసంగి పంటకి రైతు భరోసా విడుదల చేయాలి

- బీజేపీ మండల అధ్యక్షులు బంగారు మహేష్



బచ్చన్నపేట జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ సభలో సీఎం ప్రకటించిన రైతు డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని బచ్చన్నపేట బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బంగారు మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రైతు భరోసా పథకం ప్రవేశపెట్టినప్పటికీ, అమలులో చిత్తశుద్ధి కనపరచడం లేదని అన్నారు. ఎన్నికల అప్పుడు వేయడం ఎన్నికల అయిపోయాక భరోసా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. యాసంగి వరి నాట్లు వేసి నెల 15 రోజులు గడిచినప్పటికీ రైతుల అకౌంట్లో రైతు భరోసా డబ్బులు వేయకపోవడం రైతులను మోసం చేయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా సర్పంచుల ఖాతాలలో వేస్తున్న నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తప్ప రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం ను వందరోజుల కూలీ పనిని 125 రోజులకు పెంచడం, రెండు వారాల్లో డబ్బులు జమ చేయడం జరగనుందన్నారు. రైతులకు యూరియా ను కొరత లేకుండా రైతు వేదికల క్లస్టర్ల ద్వారా క్షేత్రస్థాయి ఏఈవోల కు బాధ్యతల అప్పగించి అందుబాటులో అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గారంటీల అమలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.